# సావిత్రిబాయిపూలే ఆశయ సాధనకు కృషి

## కలెక్టర్‌సందీప్ కుమార్ ఝా



**ప్రజాపక్షం / రాజన్న సిరిసిల్ల ప్రతినిధి :** సావిత్రిభాయి పూలే ఆశయ సాధనకు ప్రభుత్వం కృషి చేస్తుందని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా పేర్కొన్నారు. సావిత్రి భాయి పూలే జయంతి సందర్భంగా జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో ఆమె చిత్రపటానికి కలెక్టర్, అదనపు కలెక్టర్ ఖీమ్యానాయక్ జిల్లా అధికారులతో కలిసి శుక్రవారం పూల మాలలు వేసి, నివాళి అర్పించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడారు. మహిళల విద్యకు ఆద్యురాలిగా నిలిచి, సమానత్వానికి పోరాడారని వివరించారు. పూలే దంపతుల సేవలను త్యాగాలను గుర్తు చేసుకున్నారు. భారత సమాజంలో చారిత్రాత్మకమైన మార్పుకు సావిత్రిభాయిపూలే పునాది వేశారన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి జగన్ మోహన్ రెడ్డి, ఆయా శాఖల ఉన్నతాధికారులు తదితరులు పాల్గొన్నారు.


# ప్రజాపక్షం

## జిల్లా అనుబంధం

కరీంనగర్ సిరిసిల్ల పెద్దపల్లి జగిత్యాల నిర్మల్

ఆదిలాబాద్ మంచిర్యాల నిజామాబాద్ కామారెడ్డి

శనివారం | 04 జనవరి , 2025 | పేజీలు :08


# రామగుండం మునిసిపల్ కార్పొరేషన్‌లో 26వ డివిజన్ లేదా?!

## సిపిఐ నగర కార్యదర్శి కె.కనకరాజ్

**ప్రజాపక్షం/పెద్దపల్లి ప్రతినిధి :** రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 26వ డివిజన్ మున్సిపల్ లో ఉందా లేదా అని సిపిఐ నగర కార్యదర్శి కే కనకరాజ్ తెలిపారు.శుక్రవారం రోజున 26వ డివిజన్ సందర్శించిన అనంతరం ఆయన మాట్లాడుతూ అభివృద్ధికి నోచుకోకుండా ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా ఉందని పేరుకే పెద్ద ప్రాంతం అభివృద్ధి మాత్రం శూన్యంగా ఉందని మార్కండేయ కాలనీలోని సిద్ధి వినాయక వీధి నూతన రోడ్డు కోసం పాత రోడ్డున తవ్వి ఆరు సంవత్సరాలు కావస్తున్న ఇంతవరకు రోడ్డు నిర్మించకపోవడం వలన ప్రజలు నడవలేక నరకయాతన పడుతున్నారని, వాహనదారులు నిత్యం పడిపోతూ గాయాల పాలవుతున్నారని,పన్నుల వసూలు మీద ఉన్న శ్రద్ధ అభివృద్ధి పనులపై లేదని విమర్శించారు. శుక్రవారం స్థానిక 26వ డివిజన్ లోని మార్కండేయ కాలనీ సిద్ధి వినాయక వీధిలో రోడ్డును పరిశీలించిన అనంతరం డివిజన్ ప్రజలతో కలిసి మాట్లాడుతూ 26వ డివిజన్ కు కార్పొరేటర్ ఉన్నాడని అని ప్రశ్నించారు.గెలిచినప్పటి నుండి ఇప్పటివరకు డివిజన్ లో ఏ ఒక్క పనిని కూడా చేపట్టలేదని దానికి నిదర్శనమే సిద్ధి వినాయక వీధి అని అన్నారు.మార్కండేయ కాలనీలో దాదాపు అన్ని వీధుల్లో రోడ్ల పరిస్థితి ఇలాగే దాపురించాయని వర్షాకాలమైతే ప్రజల అవస్థలు వర్ణనాతీతమని.అయినప్పటికీ మున్సిపల్ అధికారులు కానీ, ఎన్నికైన ప్రజాప్రతినిధులు గాని పట్టించుకున్న పాపాన పోలేదని విమర్శించారు.లక్ష్మీ నగర్ తర్వాత అత్యధికంగా పన్నుల రూపకంగా 26వ డివిజన్ ప్రజలు లక్షలాది రూపాయలు చెల్లిస్తున్నారని,ప్రజలు చెల్లించిన పన్నులతో డివిజన్ లోని అభివృద్ధి పనులు చేపట్టకుండా ఇతర పనులకు కేటాయించి వాడుకోవడం విడ్డూరంగా ఉందని ఆయన అన్నారు .రామగుండం మున్సిపాలిటీకి కమిషనర్ గా వచ్చిన జిల్లా అదనపు కలెక్టర్ అరుణశ్రీ మేడంగారు తక్షణం స్పందించి డివిజన్ లో పర్యటించాలని,అనేక సమస్యలతో సతమతమవుతున్న ప్రజల ఇబ్బందులను నివారించాలని ఈ సందర్భంగా కమిషనర్ గారిని కోరారు.ఈ కార్యక్రమంలో సిపిఐ మహిళా నాయకురాలు మడి కొండ ఓదేమ్మ,రేణుక,నర్మద,బస్తీ పెద్దలు కిషోర్,రమేష్,కమలాకర్,శ్రీధరాచారీ, రాధ,మల్లయ్య, పొషం తదితరులు పాల్గొన్నారు.



# కలెక్టర్‌పై అభిమానాన్ని చాటుకున్న టిఎన్‌జిఒలు

**ప్రజాపక్షం/కరీంనగర్:**

కరీంనగర్ జిల్లా కలెక్టర్ పమేలా సత్పతిపై టిఎన్జీవోలు తమ అభిమానాన్ని చాటుకున్నారు. విస్తృతమైన అధికారాలున్నప్పటికీ మమకారంతో ఉద్యోగులను ప్రోత్సహిస్తూ చిరుద్యోగులనే చిన్న చూపు లేకుండా చిరునవ్వుతో అందరినీ సమన్వయపరుస్తూ ప్రభుత్వ సంక్షేమ ఫలాలను సమర్ధవంతంగా అమలు పరుస్తున్నారంటూ కొనియాడారు. ఈ మేరకు కలెక్టరేట్ ఆడిటోరియంలో కలెక్టర్ పమేలా సత్పతిని కలుసుకుని వారి చిత్రపటంతో ఉన్న ఫోటో ఫ్రేమ్‌ను బహుకరించి వారిపై ఉద్యోగులకున్న అభిమానాన్ని చాటుకున్నామని పేర్కొన్నారు. ఈ సంధర్భంగా టిఎన్జీవోల జిల్లా శాఖ ఆద్వర్యంలో రూపొందించిన 2025 క్యాలెండర్ తోపాటు కరీంనగర్ అర్బన్, రూరల్ ్ధరల్ క్యాలెండర్‌లను ఆవిష్కరించారు. ఈ సంధర్భంగా ఎంప్లాయిస్ జేఏసి చైర్మన్, టిఎన్జీవోస్ జిల్లా అధ్యక్షుడు దారం శ్రీనివాస్ రెడ్డి , జిల్లా కార్యదర్శి సంగెం లక్ష్మ ణ్‌రావు, టిజివో అధ్యక్ష కార్యదర్శులు మడిపల్లి కాళీచరణ్ గౌడ్, అరవింద్ రెడ్డి, లక్ష్మినరసింహారావు, గడ్డం సుధాకర్, కేంద్ర సంఘం నాయకులు ప్రభాకర్ రెడ్డి, సర్దార్ హర్మీందర్ సింగ్, నాయకులు రవీందర్‌రెడ్డి, కిరణ్ కుమార్, టౌన్ అధ్యక్షుడు మారుపాక రాజేష్ భరద్వాజ్, కార్యదర్శి శ్రీనివాస్‌రెడ్డి, తిమ్మాపూర్ అధ్యక్షుడు పోలు కిషన్ , నాలుగవ తరగతి ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు కోట రామస్వామి, కార్యదర్శి శంకర్, నాయకులు శారద, శైలజ, సునీత, రాధిక, హరిప్రియ, లత, రమేష్, మన్మీత్ సింగ అక్బర్, పత్తెం శ్రీనివాస్, తిరుమల్ రావు, కరుణాకర్, లవ కుమార్, కమలాకర్, అజయ్, మహేష్, రేవంత్, అజ్గర్, బీమ్ రావు, రాజేశ్వర్‌రావు, భూమయ్య, పాండు రంగ జగన్ గౌడ్, బల్బీర్ సింగ్, ఉద్యోగులు పాల్గొన్నారు.



# సమాజంలో మీడియా పాత్ర కీలకం

## సబ్ కలెక్టర్ శ్రద్ధ శుక్ల




**ప్రజా పక్షం /కాగజ్ నగర్ :** సమాజంలో మీడియా పాత్ర కీలకంగా ఉంటుందని కాగజ్ నగర్ సబ్ కలెక్టర్ శ్రద్ధ శుక్ల అన్నారు. శుక్రవారం ప్రజాపక్షం సిర్పూర్ నియోజకవర్గ రిపోర్టర్ షఫీ ఉల్లా ఆధ్వర్యంలో కాగజ్ నగర్ సబ్ కలెక్టర్ కార్యాలయంలో సబ్ కలెక్టర్ శ్రద్ధ శుక్ల చేతుల మీదుగా ప్రజాపక్షం తెలుగు దిన పత్రిక నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరించారు. ఉర్దూ జర్నలిస్ట్ రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ అబ్దుల్ జమీల్, ప్రజాపక్షం రూరల్ రిపోర్టర్ రాజు, ఉద్యమ కిరటం రిపోర్టర్ సమీర్ పాల్గొన్నారు. **జైనూర్‌లో..**
ప్రజాపక్షం దిన పత్రిక ప్రజల గొంతుక అని జైనూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ కుద్మేత విశ్వనాథ్ రావ్ అన్నారు. శుక్రవారం జైనూర్ మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ కార్యాలయంలో మార్కెట్ కమిటి చైర్మన్ విశ్వనాథ్ రావు మాజీ వైస్ ఎంపిపి షేక్ రషీద్, మాజీ కోఆప్షన్ సభ్యులు ఫెరోజ్ ఖాన్, హెచ్‌ఆర్ న్యూస్ చీఫ్ మేనేజింగ్ డైరెక్టర్ షేక్ జమీల్, ప్రజాపక్షం జైనూర్ రిపోర్టర్ షేక్ ఫజల్ తో కలిసి ప్రజాపక్షం దిన పత్రిక ప్రచురించిన 2025 క్యాలెండర్ ను ఆవిష్కరించారు. ప్రజాపక్షం ఎడిటర్, సిబ్బందికి, రిపోర్టలకు ఆయన అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షుడు పేందుర్ ప్రకాష్, మాజీ డైరెక్టర్ కనక గంగారాం, డైరెక్టర్ మండడి లింగు, కాంగ్రెస్ పార్టీ నాయకులు సుద్దాల శ్రీనివాస్, సుద్దాల ఆనంద్, దౌలత్, సిద్ధు, పాల్గొన్నారు. **కౌటాలలో..**
కౌటాలలో శుక్రవారం ప్రజాపక్షం 2025 క్యాలెండర్ ను తహసీల్దార్ పుష్పలత చేతుల మీదుగా ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ ప్రజాపక్షం పాఠకులకు, పాత్రికేయులకు, మండల ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజాపక్షం విలేకరి సకినాల సురేష్, మండల విలేకరులు, తహసీల్దార్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ఎల్వోసీ చెక్ అందజేత

**ప్రజాపక్షం/ ముత్తారం :** పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలంలోని జిల్లెల్లపల్లి గ్రామానికి చెందిన గడ్డం రాజేశంకి ఈ మధ్య కిడ్నీ సమస్యతో బాధపడుతున్నాడు.



కిడ్నీ సమస్యతో బాధపడుతున్న రాజేశంను వైద్య చికిత్స నిమిత్తం హైదరాబాదులోని నిమ్స్ ఆసుపత్రిలో చేర్పించగా వైద్యానికి ఆర్థిక సహాయం కోసం మంత్రి శ్రీధర్ బాబు దృష్టికి ఈ విషయం స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు తీసుకెళ్లారు. స్పందించిన మంత్రి శ్రీధర్ బాబు ఒక లక్ష రూపాయల ఎల్వోసీ చెక్ మంజూరు చేయించి రాజేశం కుటుంబానికి అందించారు. ఈ సందర్భంగా రాజేశం కుటుంబ సభ్యులు మంత్రి శ్రీధర్ బాబుకి, స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులకు బాధిత కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

## కలెక్టర్‌కు నూతన సంవత్సర శుభాకాంక్షలు

**ప్రజాపక్షం/ పెద్దపల్లి ప్రతినిధి:** శుక్రవారం రోజున పెద్దపల్లి జిల్లా కలెక్టర్ డా. కోయా శ్రీహర్ష ను సిపిఐ జిల్లా కార్యదర్శి తాండ్ర సదానందం మర్యాద పూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసారు. అనంతరం వారు మాట్లాడుతూ జిల్లాలో నెలకొన్న సమస్యల్ని త్వరిత గతినా పూర్తి చేయాలని వాటికి మా సంపూర్ణ మద్దతు ఉంటుందన్నారు.



## అభివృద్ధి, సంక్షేమానికి ప్రాధాన్యం

### ఎమ్మెల్యే విజయరమణ రావు

**ప్రజాపక్షం/పెద్దపల్లి రూరల్ :** అభివృద్ధి, సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తోందని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు తెలిపారు. పెద్దపల్లి మండలం కాపులపల్లి నుండి గోపయ్యపల్లి వరకు రూ.1కోటి తో నిర్మించనున్న బీటీ రోడ్డు నిర్మాణం పనులను శుక్రవారం ఎమ్మెల్యే విజయరమణ రావు శంఖుస్థాపన చేసి ప్రారంభించిన అనంతరం మాట్లాడుతూ గ్రామాలను అనుసంధానం చేస్తూ రోడ్లు విస్తరణ చేస్తున్నామని అన్నారు. అంతర్గత రహదారులను అభివృద్ధి చేసి ప్రజా రవాణా మరింత మెరుగుపరుస్తున్నామని పేర్కొన్నారు. ఇచ్చిన మాట ప్రకారం వానాకాలంలో సన్న వడ్లకు క్వింటాలుకు రూ. 500 బోనస్ అదనంగా చెల్లించామని తెలిపారు. ఎన్నికల ముందు ఇచ్చిన ప్రతీ హామీని దశలవారీగా అమలు చేస్తున్నామని గుర్తు చేశారు. రానున్న సంక్రాంతికి రైతులకు ఏడాదికి ఎకరాకు రూ. 15 వేలు రైతు భరోసా చెల్లిస్తామని చెప్పారు. రూ. 2 లక్షల రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ సర్కార్ కే దక్కిందన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ రాజ్ ఈఈ గిరీష్ బాబు, డిఈఈ శంకరయ్య, మార్కెట్ చైర్ పర్సన్ ఈర్ల స్వరూప, వైస్ చైర్మన్ మల్లారెడ్డి, డైరెక్టర్లు, విండో ఛైర్మన్లు చింతపండు సంపత్, మాదిరెడ్డి నర్సింహ రెడ్డి, నాయకులు ఎడెల్లి శంకర్, నూగిల్ల మల్లయ్య, గోపు శ్రీనివాస్, మండల సత్యనారాయణ రెడ్డి, కళబోయిన మహేందర్, యాంజాని మహేందర్, చొక్కయ్య మరియు తదితరులు పాల్గొన్నారు.



# బిసి ఆజాదీ యూత్ ఫెడరేషన్ మండల కార్యవర్గం నియామకం

**ప్రజాపక్షం / హుజురాబాద్ :** బిసి ఆజాదీ యూత్ ఫెడరేషన్ మండల అధ్యక్షునిగా కాట్రపల్లికి చెందిన పెరుమాండ్ల కోటేశ్వర్ గౌడ్ నియామకం అయ్యారు. బిసి ఆజాదీ యూత్ ఫెడరేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు జక్కని సంజయ్, రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షుడు కుడికాల భాస్కర్, జిల్లా కన్వీనర్ చిలుకమారి శ్రీనివాస్, నియోజకవర్గ అధ్యక్షులు పంజాల తిరుపతి గౌడ్ అధ్యక్షతన శుక్రవారం హుజురాబాద్ మండల కార్యవర్గ సమావేశం నిర్వహించారు. మండల ఉపాధ్యాక్షులుగా హుజురాబాద్‌కు చెందిన కందుకూరి భాస్కరాచారి, ప్రధాన కార్యదర్శిగా వేముల రమేష్, కార్యదర్శిగా కట్ల రవీందర్, ప్రచార కార్యదర్శిగా దాసరి రాజు, సోషల్ మీడియా కన్వీనర్‌గా కోల సాయికుమార్, సోషల్ మీడియా కో కన్వీనర్‌గా చిదురాల చిదురాల శ్రావణ్, ఆర్గనైజింగ్ సెక్రటరీగా పత్తిపాక భావన ఋషి నియామకం అయ్యారు. ఈ సందర్భంగా వ్యవస్థాపక అధ్యక్షులు జక్కని సంజయ్ మాట్లాడుతూ బిసి హక్కుల సాధన మహనీయుల స్ఫూర్తితో చిత్తశుద్ధితో కార్యవర్గం పని చేయాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శులు బోయిన సంపత్ ముదిరాజ్, రావుల రాజేష్‌లు పాల్గొన్నారు.



## 317 జీవో టీచర్లకు శాశ్వత పరిష్కారం చూపించాలి

### పిఆర్‌టియుటిఎస్ డైరీ ఆవిష్కరణలో ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి

**ప్రజాపక్షం/జగిత్యాల ప్రతినిధి :** 317 జీవో ద్వారా నష్టపోయిన ఉపాధ్యాయులకు శాశ్వత పరిష్కారం చూపించాలని, కేవలం స్పౌజ్ ఉపాధ్యాయులకు మాత్రమే కాకుండా బాధిత ఉపాధ్యాయులందరికీ న్యాయం చేయాలని మాజీ మంత్రి, కాంగ్రెస్ సీనియర్ నేత, పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్ రెడ్డి అన్నారు. శుక్రవారం ఇందిరా భవన్‌లో పిఆర్‌టియుటిఎస్ జగిత్యాల జిల్లా శాఖ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు బోయిని పెల్లి ఆనందరావు, యాళ్ళ అమర్నాథ్ రెడ్డిల అధ్యక్షతన జరిగిన పిఆర్‌టియుటిఎస్ 2025 డైరీని ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్బంగా జీవన్ రెడ్డి మాట్లాడుతూ... పాత పది జిల్లాలను జోన్లుగా మారుస్తూ రాష్ట్రపతి ఉత్తర్వులు మార్పు కొరకు ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించాలన్నారు. 2004కు ముందు ఉద్యోగ ఉపాధ్యాయుల నియమాకాలకు నోటిఫికేషన్ వెలువడి 2004 తర్వాత నియామకమైన ఉద్యోగులకు పాత పెన్షన్ అమలు చేయాలని ఆయన సూచించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు బండ శంకర్, పి ఆర్ టి యు టి ఎస్ నాయకులు రవికుమార్, గోవర్ధన్,ప్రసాద్, మహేష్, శ్రీనివాస్ రెడ్డి,తోట రాజేష్, దుబ్బయ్య, భాస్కర్ రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, రాజగోపాల్, మల్లారెడ్డి, రాజేందర్ రెడ్డి, రవీందర్, వసంతరావు, కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు



## వరల్డ్ కప్ ఖోఖో పోటీలలో రవీందర్ ఎంపిక

### హర్షం వ్యక్తపరిచిన ఇఎస్‌యుటిఎఫ్ జిల్లా కమిటీ

**ప్రజాపక్షం / జగిత్యాల రూరల్ :** దేశ రాజధాని న్యూఢిల్లీలో నిర్వహించే ఖోఖో వరల్డ్ కప్ ఇంటర్నేషనల్ టెక్నికల్ అఫీషియల్‌గా జిల్లాకు చెందిన టీ.ఎస్. యు.టి.ఎఫ్ స్పోర్ట్స్ కమిటీ కన్వీనర్, సారంగాపూర్ లో పాఠశాలలో ఫిజికల్ డైరెక్టర్‌గా విధులు నిర్వహిస్తున్న అనంతుల రవీందర్ ఎంపికయ్యారు. ఈనెల 13 నుండి 19 వరకు న్యూఢిల్లీలో నిర్వహించే వరల్డ్ కప్ ఖోఖో పోటీలలో రవీందర్ రిసరిగా, అంపర్‌గా, స్కోరర్‌గా వ్యవహరించనున్నారనీ ఖోఖో ఫెడరేషన్ ఆఫ్ ఇండియా తెలిపింది.



కాగా రవీందర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల సారంగాపూర్ లో ఫిజికల్ డైరెక్టర్ గా అంకితభావంతో విధులు నిర్వహిస్తున్న రవీందర్ ఇంటర్నేషనల్ టెక్నికల్ అఫీషియల్‌గా ఎన్నిక పట్ల టి.ఎస్.యు.టిఎఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శిలు తిరుకోవేల శ్యామ్ సుందర్, అంబటి భుమేశ్వర్, జిల్లా కమిటీ, సభ్యులు తదితరులు హర్షం వ్యక్తపరిచింది.

## ప్రభుత్వ భూముల కబ్జాలకు టిఆర్ నగర్ అడ్డా!

### టీఆర్ నగర్‌లో ప్రభుత్వ భూముల కబ్జాలకు ఆజ్యాం పోసింది ఎవరూ..?

### ప్రశ్నించిన వారికి సాటుమటు బెదిరింపులు

**ప్రజాపక్షం /జగిత్యాల రూరల్ :** జగిత్యాల మున్సిపాలిటీలోని టీఆర్ నగర్‌లో దర్జాగా ప్రభుత్వ భూములను కబ్జా..! చేస్తున్న కబ్జారాయుళ్ళు పదుల సంఖ్యలో ఉన్నారని విమర్శలు వినిపిస్తున్నాయి. జగిత్యాల మున్సిపాలిటీనీ గత ఐదు సంవత్సరాల క్రితం విస్తరించే ప్రక్రియలో భాగంగా టీఆర్ నగర్ ను 47,48 రెండు వార్డులుగా విభజించి జగిత్యాల మున్సిపాలిటీలో విలీనం చేశారు. టీఆర్ నగర్ లో అత్యధికంగా ప్రభుత్వ భూమి ఉండడంతో ఎవరికి తోచిన విధంగా ప్రభుత్వ భూమినీ ఇష్టానుసారంగా కబ్జాలు చేసి అమ్మకాలు సాగిస్తున్నారు. ఇందుకు ఉదాహరణ టీఆర్ నగర్ 47 వార్డులో హౌస్ నంబర్ 441 పక్కన ఉన్న కాళిగా ఉన్న ప్రభుత్వ భూమి, రోడ్డుకు ఉన్న చేతి పంప్ (బోరింగ్)ను కూడా కలుపుకొని బేస్మెంట్ కట్టేసిన కొందరు అక్రమార్కులు ఇష్టారాజ్యంగా ప్రభుత్వ భూములను కబ్జా చేస్తున్నారని స్థానికులు ఆరోపణలు చేస్తున్నారు. ముఖ్యంగా టీఆర్ నగర్ సంబధించిన పలువురు ప్రజా ప్రతినిధులు ప్రభుత్వ భూములపై కన్ను వేసి టీఆర్ నగర్ లోని దాదాపుగా పదుల సంఖ్యలో ప్లాట్లను స్వాధీన పరచుకుని ఒకరి నుంచి ఒకరికి అమ్మకాలు జరుపుతూ లక్షల్లో సొమ్ములు చేసుకుంటున్నారు. అమ్మే భూమికి సంబధించిన డాక్యుమెంట్స్ ఉండవు, సర్వే నెంబర్స్ ఉండవు ఐన ప్రజాప్రతినిధులు అధికారులు ముమ్మకై ఈ తాతాంగం అంతా కొనసాగిస్తున్నారని పలువురు ఆరోపణలు చేస్తున్నారు. మీరు భూములు కొనుగోలు చేయండి ఏమైనా పర్మిషన్ ఉంటే వల్లే చూసుకుంటామని



హామీలు ఇచ్చి మరిగా చాలా వరకు సామాన్యప్రజలను మోసం చేసిన సంఘటనలు ఎన్నో ఉన్నాయనిప్రభుత్వ భూముల కబ్జాలకు అడ్డగా టీఆర్ నగర్ మారిపోయిందని స్థానికులు తెలిపారు. ఎవరైనా ప్రశ్నిస్తే వారికి ప్రజా ప్రతినిధులు, కబ్జాలకు చేసి అమ్మకాలు చేసే పలువురు బెదిరింపులకు పాల్పడుతున్నారని టీఆర్ నగర్ ప్రజలు చెప్తున్నారు. ఇకనైనా జిల్లా ఉన్నతధికారులు స్పందించి టీఆర్ నగర్‌లో ప్రభుత్వ భూముల కబ్జాలకు అరికట్టి, అమాయకులైన ప్రజలను ఆదుకోవాలని టీఆర్ నగర్ ప్రజలు కోరుతున్నారు.



## కలెక్టర్‌ను కలిసిన అధికారులు, ఉద్యోగులు

### పలు యూనియన్ల క్యాలెండర్, డైరీల ఆవిష్కరణ

**ప్రజాపక్షం/కరీంనగర్ ప్రతినిధి:** కరీంనగర్ జిల్లా కలెక్టర్‌కు అధికారులు, ఉద్యోగుల నుంచి నూతన సంవత్సర శుభాకాంక్షలు వెల్లువెత్తాయి. కలెక్టరేట్ ఆడిటోరియంలో శుక్రవారం కలెక్టర్ పమేలా సత్పతిని వివిధ శాఖల ఉద్యోగుల సంఘం నాయకులు, అధికారులు కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారికి నోట్ బుక్‌లు, పెన్నులు అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ టిఎన్జీవో యూనియన్, క్లాస్ ఫోర్త్ యూనియర్ ,మైనార్టీ వెల్ఫేర్ శాఖ, రిటైర్డ్ ఫారెస్ట్ యూనియన్ల నూతన సంవత్సర క్యాలెండర్, డైరీ ఆవిష్కరించారు. డీఈవో ఆఫీస్ కార్యాలయ సిబ్బంది, జిల్లాలోని తహసీల్దార్లు, ప్రొహిబిషన్ ఎక్సైజ్ శాఖ అధికారులు, ట్రెజరీ కార్యాలయ ఉద్యోగులు, సివిల్ సప్లైస్ శాఖ, వెటర్నరీ, రాష్ట్ర గ్రామీణ అభివృద్ధి శాఖ ఉద్యోగులు తదితరులు నోట్‌బుక్‌లు, పెన్నులు అందించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. సమాచార, ప్రజా సంబంధాలశాఖ, ఆద్వర్యంలో విద్యార్థులకు అవసరమైన దుప్పట్లు అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు ప్రఫుల్ దేశాయ్, లక్ష్మీ కిరణ్, శిక్షణ కలెక్టర్ అజయ్ యాదవ్, ఇంచార్జి డీఆర్‌వో పవన్ కుమార్, ఆర్డీవో మహేశ్వర్, పలు శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

### కలెక్టర్‌ను కలిసిన మేయర్

కలెక్టరేట్ ఆడిటోరియంలో కలెక్టర్ పమేలా సత్పతి, అదనపు కలెక్టర్లు ప్రఫుల్ దేశాయ్, లక్ష్మీ కిరణ్‌ను మేయర్ సునీల్‌రావు కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సంధర్బంగా నోట్ బుక్‌లు అందజేశారు.

## ఆంగ్ల భాషపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి : ఎంఈఓ ఓదెలు

**ప్రజాపక్షం/ముత్తారం :** ముత్తారం మండల కేంద్రంలో శుక్రవారం ఆంగ్లం బలంపియాడ్ పోటీలను మండల విద్యాధికారి ఓదెలు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ అగ్లం విశ్వ భాష అయినందున, భాషపై ప్రత్యేక శ్రద్ధ వహించి పట్టు సాధించాలని విద్యార్థులను కోరారు. మండల స్థాయి బలంపియాడ్ పోటీల్లోమొదటిస్థానం అజమ్ కుమార్, రెండవస్థానం అలేఖ్య జడ్.పి. హెచ్.ఎస్ పోతారం పాఠశాల నుండి పొందగా, ఆంగ్ల ఉపన్యాస మొదటి స్థానం మనుశ్రీ, జడ్.పి.హెచ్.ఎస్ పోతారం రెండవ స్థానం మహర్షి, జడ్పీహెచ్ఎస్ ముత్తారం గెలుపొందారు.కేజీబీవీ పాఠశాల నుండి మొదటి స్థానాల్లో హర్షిని, శ్రీనిధి రెండవ స్థానాల్లో మయూరి, చందనలు వచ్చారు. గెలుపొందిన విజేతలకు మండల విద్యాధికారి ఓదెలు,ముత్తారం పాఠశాల ప్రధానోపాధ్యాయులు పద్మాదేవి సన్మాన పత్రాలు అందించారు. మండల ఇన్వీనర్ రాజ్ కుమార్, రవి, మహేందర్ తోపాటు తదితరులు పాల్గొన్నారు.

## సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందజేత

**ప్రజాపక్షం/ముత్తారం :** పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలంలోని ఓడేడ్ గ్రామంలో శుక్రవారం ఐటీ శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు దాసరి చంద్రమౌళి గౌడ్ ఆధ్వర్యంలో గ్రామానికి చెందిన ఇరిగేసి రూప రవీందర్ రావుకి 20,500 వేల రూపాయల చెక్కు, బిక్కినేని అనిల్ రావుకి 60,000 వేల రూపాయల చెక్కు, బండి చంద్రమౌళి గౌడ్‌కి 30 వేల రూపాయలు, అలాగే మారేడుగొండ ఐలమ్మకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్‌లను అందజేశారు. ఈ సందర్భంగా దాసరి చంద్రమౌళి గౌడ్ మాట్లాడుతూ ఐటీ శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు ప్రత్యేక చొరవతో ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను మంజూరు చేయడం జరిగిందని వారు తెలిపారు.ఈ సందర్భంగా ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను మంజూరు చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, శ్రీధర్ బాబుకు లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలిపారు.

# ఆడపిల్లల చదువు కోసం పాటుపడిన చైతన్యమూర్తి



**ప్రజాపక్షం /జగిత్యాల రూరల్ :** సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా జగిత్యాల జిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో శుక్రవారం బిఆర్ఎస్ నాయకులతో కలిసి వారి చిత్రపటానికి నివాళులు అర్పించిన జగిత్యాల జిల్లా మాజీ జడ్పీ చైర్ పర్సన్ దావ వసంత సురేష్. వారు మాట్లాడుతూ ఆడపిల్లల చదువు కోసం నిరంతరం పాటుపడిన మహిళా చైతన్యమూర్తి, సమాజంలో రుగ్మతలను రూపుమాపడానికి విశేష కృషి చేసిన సామాజిక ఉద్యమకారిణి సావిత్రిబాయి పూలే అని అన్నారు. స్త్రీల అభ్యున్నతి కోసం కేసీఆర్ గవర్నమెంట్ పనిచేసిందని కానీ, ఈ కాంగ్రెస్ గవర్నమెంట్ కోటి మహిళల్ని కోటీశ్వరులు చేస్తా అని కళ్యాణ లక్ష్మి కింద తులం బంగారం కూడా ఇవ్వటం లేదని అన్నారు.మాజీ జెడ్పిటిసి జలంధర్, జగిత్యాల అర్బన్, రూరల్ మండల పార్టీ అధ్యక్షులు తుమ్మ గంగాధర్, ఆనందరావు, బిసి ఉద్యమ నాయకులు చింత గంగాధర్, గాజుల శ్రీనివాస్, సీనియర్ నాయకులు వెంకటేశ్వరరావు, రూరల్ మండలం మహిళా అధ్యక్షురాలు లక్ష్మి , మహిళా నాయకురాలు లక్ష్మి , చెందోలి పాక్స్ చైర్మన్ వెంకట మాధవరావు యూత్ నాయకులు, బిఆర్ఎస్ కుటుంబ సభ్యులు, బీసీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



**జగిత్యాల ప్రతినిధి :** తొలితరం ఉపాధ్యాయురాలు మహిళల విద్యా హక్కుల కోసం, అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం అలుపెరగని పోరాటం చేసిన మహిళా ఉద్యమకారిణి సావిత్రి భాయి పూలే అని బిసి సంఘం రాష్ట్ర కార్యదర్శి ముసిపట్ల లక్ష్మీ నారాయణ అన్నారు. జగిత్యాల జిల్లా బిసి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నాయకులు ఆమె చిత్రపటానికి నివాళులు అర్పించారు.బి.సి యువజన సంఘం జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ తిరుపురం రాంచందర్, బిసి విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు దండుగుల వంశీ, బి.సి మహిళా సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి రాచకొండ రోజా, నియోజకవర్గ అధ్యక్షురాలు బండపెల్లి మల్లీశ్వరి, బి.సి సంక్షేమ సంఘం పట్టణాధ్యక్షుడు రాపర్తి రవి, యూత్ కోఆర్డినేటర్ హృషికేష్, మాజీ కౌన్సిలర్ గాజుల నగేష్ బిసి నాయకులు తదితరులు పాల్గొన్నారు.




**మెట్‌పల్లి :** మొట్టమొదటి మహిళ ఉపాధ్యాయురాలు, విద్యావేత్త , సంఘసంస్కర్త సావిత్రిబాయి పూలే ఆశయాలు సాధించడానకి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని టిఎస్ యుటిఎఫ్ జిల్లా అధ్యక్షుడు తిరు కోవెల శ్యామ్ సుందర్ కోరారు. మెట్ పల్లి పట్టణంలో మండల పరిషత్ ప్రైమరీ స్కూల్ గాజులపేట్ లో శుక్రవారం సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలను నిర్వహించారు. టిఎస్ యుటిఎఫ్ జిల్లా ఉపాధ్యక్షురాలు ఆయిటి సుశీల, మెట్ పల్లి మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్ములు సోమిడి చిన్న అంజయ్య, తాడూరి యాదగిరి, గన్నరం శ్రీనివాస్, కావేరి పాల్గొన్నారు

**మెట్ పల్లి :** పట్టణంలో ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపల్ రావులపల్లి వెంకటేశ్వరరావు, శుక్రవారం సావిత్రి బాయి పూలే జయంతి వేడుకలు కళాశాల ఆవరణలో ఘపంగా నిర్వహించారు. అనంతరం కళాశాల ప్రిన్సిపాల్ వేంకటేశ్వర రావు మాట్లాడుతూ స్త్రీ విద్య, సామాజిక దురా



చారల నిర్మూలను. విజ్ఞానము స్వేచ్ఛ స్వాతంత్రాలను శ్రీజాతికి ప్రసాదించిన సంఘసంస్కర్త భారత దేశపు మొదటి మహిళా ఉపాధ్యాయుని సావిత్రిబాయి పూలే అని అన్నారు. సీనియర్ అధ్యాపకులు శ్రీనివాస్,జగపతి, మహేశ్వరి,శ్రీనివాస్,నరసయ్య,రాజేశ్వరరావు,సుదర్మన్, మంజుల, స్వర్ణలత, జాకీర్, జమున, నవిన్‌కూమార్, విద్యార్థిని, విద్యార్థులు పాల్గోన్నారు.



**ముత్తారం :** భారత దేశ తొలి మహిళా ఉపాధ్యాయు రాలు సావిత్రిబాయి పూలే మహిళా లోకానికి ఆదర్శమని తాసిల్దార్ సుమన్ పేర్కొన్నారు.సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా పెద్దపల్లి జిల్లా ముత్తారం కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయంలో శుక్రవారం సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. తాహసిల్దార్ సుమన్ సావిత్రిబాయి పూలే చిత్రపటానికి నివాళులర్పించారు. అలాగే ముత్తారం మండలంలోని అడవి శ్రీరాంపూర్, ముత్తారం, ఓడేడ్, కేశనపల్లి గ్రామాలతోపాటు అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలో శుక్రవారం సావిత్రిబాయి పూలే జయంతినినిర్వహించారు. పూలే చిత్రపటానికి ఎంఈఓ ఓదెలు తోపాటు ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థులు నివాళులర్పించారు. డిప్యూటీ తాసిల్దార్ షఫీ మహమ్మద్, సీనియర్ అసిస్టెంట్ భవాని ప్రసాద్, ఆర్ఐలు శ్రీధర్, రాజబాబు, జూనియర్ అసిస్టెంట్ తోపాటు రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.




**పెద్దపల్లి టౌన్ :** తొలి మహిళా ఉపాధ్యాయురాలు, మహిళల అభ్యున్నతి కోసం పనిచేసిన అభ్యుదాయవాది సావిత్రీబాయి పూలే అని పెద్దపల్లి పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు భూషణవేన సురేష్ గౌడ్ అన్నారు. సావిత్రిబాయి పూలే జయంతి పురస్కరించుకొని రాష్ట్ర ప్రభుత్వం మహిళా ఉపాధ్యాయ దినోత్సవాన్ని అధికారంగా ప్రకటించడం హర్షణీయమన్నారు. పాఠశాలలో పనిచేసే మహిళ ఉపాధ్యాయులను శుక్రవారం కాంగ్రెస్ నాయకులుసత్కరించారు. కౌన్సిలర్లు బూతగడ్డ సంపత్, తూముల సుభాష్ రావు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ మేడగోని శ్రీనివాస్ గౌడ్, పట్టణ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి దొడ్డుపల్లి జగదీష్, యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు బొంకూరి అవినాష్, రాష్ట్ర బీసీ సెల్ కార్యదర్శి బొడ్డుపల్లి శ్రీనివాస్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు గంగుల సంతోష్, ఎరుకల రమేష్, తాడూరు శ్రీమాన్, కట్ట నరేంద్ర చారి, కోదాది భాస్కర్, తిరుమల రావు, కనకయ్య, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**పెద్దపల్లి ప్రతినిధి :** గోదావరిఖని పారిశ్రామిక ప్రాంతంలోని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో చదువుల తల్లి సావిత్రిబాయి పూలే 194 వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించుకోవడం జరిగింది. ఏఐఎస్ఎఫ్ రామగుండం కార్పొరేషన్ అధ్యక్ష, కార్యదర్శులు మాతంగి సాగర్, ఎల్కపల్లి సురేష్ లు అధ్యక్షత వహించాగా ఏఐఎస్ఎఫ్ పెద్దపల్లి జిల్లా కార్యదర్శి రేణుకుంట్ల ప్రీతం, ఫ్యాక్




ప్రిన్సిపాల్ రాజేందర్ ముఖ్య అతిథిగా హాజరై చిత్రపటానికి నివాళులర్పించారు. ఏఐఎస్ఎఫ్ పెద్దపల్లి జిల్లా కార్యదర్శి రేణుకుంట్ల ప్రీతం మాట్లాడారు. సావిత్రిబాయి పూలే ఆశయాలను కొనసాగించాలన్నారు.ఏఐఎస్ఎఫ్ నాయకులు చక్రవర్తి, సంపత్ ,ప్రణీత్, నవ్య, శ్రీలత, కవిత తదితరులు పాల్గొన్నారు.




**రామగిరి :** భారత మహిళా లోకానికి, స్వేచ్ఛ స్వాతంత్రాలు, విద్యా విజ్ఞాన జ్యోతిని, మహిళ జాతికి ప్రసాదించిన సాహస నారి సావిత్రిబాయి పూలే అని, ప్రగతి పాఠశాల కరస్పాండెంట్ అబ్బు కేశవరెడ్డి అన్నారు. సెంట నరికాలని లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో రామగిరి మండలంలోని కల్వచర్ల ప్రగతి పాఠశాలలో మహిళా ఉపాధ్యాయుల చేసిన సేవలను కొనియాడుతూ ఉపాధ్యాయురాలకు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. పాఠశాల డైరెక్టర్ నాగరాజుకుమారి, లైన్స్ క్లబ్ అధ్యక్షులు మోల్మూరి శ్రీనివాస్ పటేల్, గంట వెంకటరమణారెడ్డి, కళాధర్ రెడ్డి, కాటం సత్యం పాఠశాల మహిళా ఉపాధ్యాయులు ఇందిరా, రజిత అనిషా, జ్యోతి, స్వాతి, సౌమ్య అపూర్వ, వసంత, కోమలత, సౌజన్య, బిందు,మౌనిక ,కావ్య, విద్యార్థులు పాల్గొన్నారు.

**మంథని:**తల్లి అనే అమ్మతనాన్ని త్యాగం చేసిన గొప్ప త్యాగమూర్తి సావిత్రీబాయి పూలే అని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ అన్నారు. తొలి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రీబాయి పూలే జయంతి సందర్భంగా శుక్రవారం మంథని పట్టణంలోని ప్రభుత్వ బాలికల కళాశాలలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో సావిత్రీబాయి పూలే చిత్రపటానికి నివాళులు అర్పించిన అనంతరం విద్యార్దులకు సావిత్రీబాయి పూలే జీవిత చరిత్ర పుస్తకాలను అందజేశారు. ప్రిన్సిపాల్ సయ్యం సలీం, మాజీ జెడ్పీటీసీ తగరం సుమలత శంకర్‌లాల్, మాజీ ఏఎంసీ చైర్మన్ ఎక్కటి అనంతరెడ్డి, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ ఆరెపల్లి కుమార్, మండల పార్టీ అధ్యక్షుడు ఏగోళపు శంకర్‌గౌడ్, మహిళా విభాగం నియోజకవర్గ అధ్యక్షురాలు కేదారి గీతాబాయి, పట్టణ అధ్యక్షురాలు బుద్దార్థి రాణి, రామగిరి మండల అధ్యక్షురాలు ఆశాకుమారి, మల్హర్ మండల అధ్యక్షురాలు పంతకాని చంద్రకళ, మాజీ ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షుడు పెగడ శ్రీనివాస్, నాయకులు దేవళ్ల విజయ్‌కుమార్, రాజుగౌడ్, మాజీ ఉపసర్పంచ్ పుప్పాల బాగ్యలక్ష్మి తో పాటు తదితరులు పాల్గొన్నారు.



**సుల్తానాబాద్ :** సావిత్రి బాయి పూలే 192 వ జయంతి వేడుకలు సుల్తానాబాద్ మండల కేంద్రంలోని ఇండియన్ పబ్లిక్ పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. ఇండియన్ పబ్లిక్ పాఠశాల చైర్మన్ మాటేటి సంజీవ్ కుమార్ ప్రిన్సిపల్ కృష్ణప్రియ సావిత్రిబాయి పూలే చిత్రపటానికి నివాళులు అర్పించారు. ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

**హుస్నాబాద్ :** సావిత్రి భాయి పూలే మహిళల కోసం చేసిన సేవలను మరువలేనివని హుస్నాబాద్ మున్సిపల్ చైర్పర్సన్ అకుల రజిత వెంకన్న కొనియాడారు. శుక్రవారం పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలో ఏర్పటు చేసిన సావిత్రి భాయి పూలే జయంతి వేడుకలను అమే ముఖ్యఅతిధిగా మాట్లాడుతూ సావిత్రి భాయి దేశంలోనే మొదటి ఉపాధ్యాయురాలిగా ఎంతో మంది మహిళలకు విద్యనందించారని పెర్కోన్నారు. అమె గొప్ప సంఘ సంస్కర్తగా ఉ పాధ్యాయురాలిగా రచయితగా అన్ని వర్గాల ప్రజల కోసం పని చేసిన ఉపద్యాయురాలని అన్నారు. అమె అదర్శంగా తీసుకుని నేడు ప్రతి మహిళ అన్ని రంగాల్లో ముందుకు పోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మెన్ అనితరెడ్డి, కౌన్సిలర్లుదొడ్డి శ్రీనివాస్, ప్రధానపాద్యాయులు వాసుదేవరెడ్డి,ఉపాద్యాయులు పాల్గోన్నారు.



**కొత్తపల్లి:** నగరంలోని రేకుర్తిలోని శాతవాహన యూనివర్సిటీలో ముందు గల జ్యోతిరావు పూలే విగ్రహం పక్కన సావిత్రిబాయి పూలే విగ్రహం ఏర్పాటు చేసి జయంతి వేడుకలు నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సుడా చైర్మన్ , నగర కాంగ్రెస్ అధ్యక్షుడు కోమటిరెడ్డి నరేందర్‌రెడ్డి మాట్లాడారు.కార్పొరేటర్ ఎదుల్ల రాజశేఖర్, నాగి శేఖర్, అస్తపురం తిరుమల, అస్తపురం రమేష్, జక్కుల మల్లేశం, గుండాటి శ్రీనివాస్ రెడ్డి, ఊరడి లత, రజితరెడ్డి, మహాలక్ష్మి , స్వప్న, మమత, శరణ్య, దుర్గం శ్రీనివాస్, దుర్గం సుధీర్, లక్ష్మి రాజం, మల్లేశం తదితరులున్నారు.



**కరీంనగర్ ప్రతినిధి:**సమాజంలో రుగ్మతలు రూపుమాపడానికి విశేష కృషి చేసిన సామాజిక ఉద్యమకారిణి సావిత్రి బాయిపూలే అని బిఆర్ఎస్ నగర అధ్యక్షుడు చల్ల హరిశంకర్ అన్నారు. సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. నగరంలోని శాతవాహన యూనివర్సిటీ ఎదుట ఉన్న సావిత్రి బాయి పూలే విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.కార్పోరేటర్లు ఎదుల్ల రాజశేఖర్, నాంపల్లి శ్రీనివాస్, గుగ్గిళ్ల శ్రీనివాస్, కరీంనగర్ జిల్లా మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ పొన్నం అనిల్ కుమార్ గౌడ్, కరీంనగర్ నియోజవర్గ బిఆర్ఎస్ యూత్ ప్రధాన కార్యదర్శి గంగాధర చందు, బిఆర్ఎస్ 37వ డివిజన్ యూత్ అధ్యక్షుడు నాగుల కిరణ్ కుమార్, 55వ డివిజన్ అధ్యక్షుడు చేతి చంద్రశేఖర జిల్లా నాయకులు అనుమల్ల ఉమాశంకర్, బిఆర్ఎస్‌నాయకులు,కార్యకర్తలున్నారు.

**ప్రజాపక్షం/కోరుట్ల:** జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణంలోని సి.ప్రభాకర్ గ్రంథాలయంలో సావిత్రిబాయ్ పూలే జయంతోత్సవం ఘనంగా నిర్వహించడం జరిగింది. వారు మాట్లాడుతూ ప్రభుత్వానికి మా సభా వేదిక తరపున అభినందనలు తెలిపారు. అధ్యక్షులు చెన్న విశ్వనాథం, ఉపాధ్యక్షులు రాస భూమయ్య, సుతారి రాములు సభ్యులు సుతారి గంగామణి, రామిళ్ల రాంబాబు, మచ్చ కవిత, గీత , సాంబార్ సంతోష, సాంబార్ మహేష్, ఎన్నం రాధ, రామిండ్ల రాంబాబు, గోపం లక్ష్మీ నారాయణ, రాచకొండ పెద్ద దేవన్న , తుమ్మనపల్లి శ్రీనివాస్, బింగి లక్ష్మీ కాంతం, కొండబత్తిని శ్రీహరి, కొక్కుల గంగాధర్, ఏ.మౌనిక, వి.శ్రావణి, కే మధుకర్ పాల్గొన్నారు.

**ఆల్ ఇండియా అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో:** కోరుట్ల పట్టణంలోని ఆల్ ఇండియా అంబేద్కర్ సంఘం కోరుట్ల డివిజన్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఆమె చిత్రపటానికి నివాళులర్పించారు.సంఘ రాష్ట్ర నాయకులు ఉయ్యాల నర్సయ్య, బలిజ రాజారెడ్డి, డివిజన్ అధ్యక్షులు ఉయ్యాల శోభన్,కోశాధికారిభూపల్లినగేష్, మాల సంఘం అధ్యక్షులు పొట్టలక్ష్మ ణ్,ఉపాధ్యక్షులుగురుమంతులసత్తయ్యఉన్నారు.

## తలమడుగు మండల యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షునికి సన్మానం..

**ప్రజాపక్షం/తలమడుగు:** తలమడుగు మండల కాంగ్రెస్ యువజన సంఘం ఉపాధ్యక్షుడిగా లింగంపెల్లి గణేష్ ఎన్నికైన సందర్భంగా పార్టీ నాయకులు గ్రామస్తులు ఆధ్వర్యంలో ఆయనకు సుంకిడి గ్రామంలో పార్టీ కార్యకర్తలు సన్మానించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తలమడుగు సహకార సంఘం చైర్మన్ ముడుపు దామోదర్ రెడ్డి హాజరై ప్రసంగించారు.కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రతి మండలంలో యువనాయకత్వాన్ని ప్రోత్సహిస్తూ ముందుకు సాగుతున్నా యువకులు పార్టీ కోసం కష్టపడి పని చేస్తూ పార్టీని మరింత బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో డైరెక్ట్ శ్రీనివాస్ రెడ్డి,మహేందర్,సుభాష్,వినాయక్ రెడ్డి,ఎస్.కె.ఫారుక్ పాల్గొన్నారు.

## నిర్మల్ దొంగతనం కేసులో నిందితుడు రిమాండ్..

**ప్రజాపక్షం/నిర్మల్‌టౌన్:** నిర్మల్ పట్టణంలోని వివిధ షాపుల్లో దొంగతనం చేసిన వ్యక్తి పై కేసు నమోదు చేసి రిమాండ్ కు పంపడం జరిగింది అన్నారు. భాగ్యనగర్, న్యూపోచంపాడు పడకు చెందిన ముప్పాల రాకేశ్ రెడ్డి (32) నిర్మల్ రూరల్ నివాసి గత సంవత్సరం నవంబర్ నెలలో బుధవారం పేట్, నిర్మల్ లోని హనుమాన్ మందిరంలోకి వెళ్లి హనుమాన్ విగ్రం యొక్క కళ్ళకు అమర్చిన వెండి కన్నులను దొంగతనం చేయగా అతిత్వరలో పట్టుకొని నేరస్తున్ని రిమాండ్ కి తరలించి జైలుకు పంపగా ,అతను బైల్ పై బయటికి వచ్చి మళ్ళీ తేది 01012025 రోజున రాత్రి అందాజ 7 గంటల సమయములో తన యొక్క మోటార్ సైకిల్ పై నిర్మల్ బస్టాండ్ ఏరియాలోని ఒక టైర్ల షాపు వద్దకి వెళ్లి 2 కొత్తటైర్లు,అనంతరం గాంధీ మార్కెట్ లోకి వెళ్లి అక్కడ స్టాండర్డ్ ఎలక్ట్రానిక్ షాప్ లో ఒక కొత్త ఫ్యాన్,అక్కడే మరొక షాపు యొక్క షట్టర్ తాళం పగుల గొట్టి అందులోని 50 కిలోల పచ్చి మిరపకాయల బ్యాగుని దొంగలించి తన మోటార్ సైకిల్ పై పెట్టుకొని వెళ్తుండగా పట్టుకొని పోలీస్ స్టేషన్‌లో అప్పగించి తగు చర్య గురించి దరఖాస్తు ఇవ్వగా కేసు నమోదు చేసి నేరస్తున్ని రిమాండ్ కి పంపించిన్నాటు ఏఎస్పి రాజేష్ మీనా,ఇన్స్‌పెక్టర్ ప్రవీణ్ కుమార్ తెలిపారు.

## సావిత్రిబాయి పూలే సేవలు మరువలేనివి..

**ప్రజాపక్షం/నేరడిగొండ:** చదువుల తల్లి, మొట్టమొదటి మహిళ ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా తెలంగాణ సాంఘిక సాంక్షేమ గురుకుల కళాశాల బాలికల బోథ్ లో ఘనంగా నిర్వహించారు. సావిత్రిబాయి పూలే ఫోటోకు పూలమాలలు వేసి నివాళులు అర్పించాడం జరిగింది. జి. సంగీత మాట్లాడుతూ సావిత్రి బాయి పూలే జయంతి సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం జనవరి మూడవ తేదీని మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా ప్రకటించడం హర్షనీయమని, ఆమె సేవలకు గుర్తింపునిస్తూ మహిళ లోకాన్ని గౌరవించే విధంగా నిర్ణయం తీసుకున్న ప్రజా ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు .ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ లత జె.వి.పి. మాధవి ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## మానసిక ఒత్తిడిని తగ్గించేందుకు హార్ట్ ఫుల్ నెస్ మెడిటేషన్ ప్రోగ్రాం



**ప్రజాపక్షం/దిలావర్పుర్:** విద్యార్థులు పరీక్షల సమయంలోనే ఒత్తిడికి లోను కావడం జరుగుతుంది.ఆ ఒత్తిడి నుంచి ఉపశమనం పొందేందుకు మెడిటేషన్ చాలా అవసరం అని డాక్టర్ షరీఫ్ పేర్కొన్నారు.శుక్రవారం రోజు స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ బోర్డు ఆధ్వర్యంలో హార్ట్ ఫుల్ నెస్ ప్రోగ్రాం నిర్వహించారు.అందులో భాగంగా విద్యార్థులు వివిధ కారణాలతో మానసిక ఒత్తిళ్లకు లోనై ఆత్మహత్యల వరకు వెళ్తున్నారు.అలాంటి ఆలోచన నుంచి బయటపడేయడానికే హార్ట్ ఫుల్ నెట్ మెడిటేషన్ ప్రోగ్రామ్ రూపొందించబడింది.కాబట్టి ప్రతి విద్యార్థి ప్రతిరోజు 30 నిమిషాల పాటు మెడిటేషన్ చేయాలని సూచించారు.తద్వారా మానసిక ప్రశాంతతతో పాటు ఉత్సాహంగా ఉల్లాసంగా జీవితాన్ని కొనసాగించవచ్చు పేర్కొన్నారు.ప్రతి విద్యార్థి ఆటలు ఆడాలని సూచించారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ పి.సుదర్శన్ డాక్టర్ షరీఫ్ శ్రీకాంత్,స్టూడెంట్ కౌన్సిలర్లు కృష్ణ అనసూయ పాల్గొన్నారు.

## సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు..



**ప్రజాపక్షం/నిర్మల్‌రూరల్:** ప్రముఖ సంఘ సంస్కర్త సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలను శుక్రవారం కలెక్టరేట్ లో ఘనంగా నిర్వహించారు.సమావేశ మందిరంలో జరిగిన ఈ కార్యక్రమంలో సావిత్రిబాయి పూలే చిత్రపటానికి అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్,ఇతర జిల్లా అధికారులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర మాట్లాడుతూ,అట్టడుగు వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన మహనీయురాలు సావిత్రి బాయి,పూలే అని కొనియాడారు.అనేక ఆంక్షలతో కూడిన నాటి సమాజంలోనూ తన భర్త జ్యోతిరావు పూలే ప్రోత్సాహంతో సావిత్రిబాయి చదువు నేర్చుకుని ఉపాధ్యాయురాలు అయ్యారని గుర్తు చేశారు.విద్యను అభ్యసిస్తేనే స్త్రీ విముక్తి సాధ్యమవుతుందని గ్రహించిన సావిత్రి బాయి,నాటి మహిళలను విద్యావంతులుగా తీర్చిదిద్దాలనే సంకల్పంతో బాలికల పాఠశాలను ప్రారంభించి మహిళా చైతన్యానికి బాటలు వేశారని,తద్వారా ఆధునిక భారతదేశంలో మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలిగా కీర్తి గడించారని అన్నారు. అస్పృశ్యత, అంటరానితనం, కులవివక్షత వంటి సామాజిక రుగ్మతలను నిర్మూలించేందుకు పూలే దంపతులు చేసిన పోరాటం,చూపిన తెగవ స్ఫూర్తిదాయకమని అన్నారు. ఆ మహనీయురాలి స్ఫూర్తితో మహిళల అభ్యున్నతి కోసం కృషి చేయాలని,అప్పుడే ఆమె ఆశయ సాధనకు కృషి చేసినట్లు అవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యా శాఖ అధికారి రామారావు,సిపిఓ జీవరత్నం,డిఆర్డిఓ విజయ లక్ష్మి,జిల్లా వెనుకబడిన తరగతుల అధికారి శ్రీనివాస్,పరిశ్రమల మేనేజర్ నరసింహ రెడ్డి,ఏవో సూర్యారావు,ఇతర అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.

### తానూర్‌లో

**ప్రజాపక్షం/తానూర్:** భారతదేశ తొలి మహిళ ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలను శుక్రవారం మండల కేంద్ర ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు సాయిబాబు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ముందుగా ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు.ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు తాలోడ్ సాయిబాబు మాట్లాడుతూ..ఆడపిల్లల చదువు కోసం జీవితాంతం పోరాడిన మహిళా చైతన్య మూర్తి,ఆమె స్ఫూర్తితో ముందు నడవాలని,సావిత్రిబాయి చేసిన కృషిని త్యాగాన్ని కొనియాడారు.ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులు,విద్యార్థులు,మహిళా ఉపాధ్యాయులకు ఘనంగా సన్మానించారు.



## దేశ మహిళల ఆశా కిరణం సావిత్రి బాయిపూలే...

**ప్రజాపక్షం/నిర్మల్ టౌన్:** భారత దేశ మహిళ ప్రజల ఆశ కిరణం భారత దేశ మొట్టమొదటి మహిళ ఉపాధ్యాయురాలు సావిత్రి బాయి పూలే అని నిర్మల్ జిల్లా బీసీ సంక్షేమ సంఘము జిల్లా గౌరవ అధ్యక్షుడు డా.ఉప్పు.కృష్ణంరాజు అన్నారు.శుక్రవారం బీసీ సంక్షేమ సంఘము ఆధ్వర్యంలో అమ్మ సావిత్రి బాయి పూలే 194వ జయంతి కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా సావిత్రి బాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలకు కూడా విద్య చాలా అవసరం అని భారత దేశ చరిత్ర లో మొట్టమొదటి సారిగా ఎలిగెత్తి చాటిన వీరనారి అమ్మ సావిత్రి బాయి పూలే అని ఆరోజుల్లో ఎన్నో అవమానాలకు కూడా గురి అయిన కూడా మొక్కవోని దీక్షతో ముందుకు నడిచిన మాతృమూర్తి అమ్మ సావిత్రిబాయి పూలే అని అన్నారు.ఈ రోజుల్లో గురుకుల పాఠశాలలు ఉన్నాయి అనేదనికి ముఖ్యకారణం ఆరోజుల్లో చేసిన సేవల కారణం గానేనని అన్నారు.భారత దేశ చరిత్రలో భర్త మహాత్మా జ్యోతి బాపూలే సహకారంతో మొట్టమొదటి మహిళ గురుకుల పాఠశాలను ఏర్పాటు చేసిన ఘనత సావిత్రిబాయి పూలే అని ఆమె సేవలను కొనియాడారు. తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వం సావిత్రి బాయి పూలే జయంతి రోజు జనవరి 3ను మహిళ ఉపాధ్యాయ దినోత్సవం గా ప్రకటించడం చాలా సంతోషం అని అన్నారు.జిల్లా కో.కన్వీనర్ కత్రోజ్.అశోక్ చారి మాట్లాడుతూ భారత దేశంలో నాటి నుండి నేటివరకు సావిత్రి బాయి పూలే చేసిన సేవల ఫలితంగానే నేడు ఒక మహిళ భారత దేశ రాష్ట్రపతి గా కూడా కొనసాగుతున్నారు.అని అదేవిధంగా మరెన్నో రంగాల్లో కూడా మహిళలు ఈ రోజు ముందుకు సాగుతున్నారని అన్నారు.ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘము జిల్లా కో.కన్వీనర్లు కత్రోజ్,అశోక్ చారి,సిరికొండ.రమేష్,పండరినాథ్ కార్యనిర్వహక అధ్యక్షుడు మార్కుంటి జీవన్ జిల్లా సంక్షేమ సంఘము నాయకులు ఈ.వి.శ్రీధర్ యాదవ్ లింగంపెల్లి.నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

## మహిళా ఉపాధ్యాయ దినోత్సవం..



**ప్రజాపక్షం/సోన్ :** మహిళల అభ్యున్నతికి అహర్నిశలు కృషి చేసి వారి విద్యాభివృద్ధికి తోడ్పడిన సంఘ సంస్కర్త,ఉద్యమ శీలి సావిత్రి బాయి పూలే జన్మ దినోత్సవాన్ని శుక్రవారం మండలంలోని సిద్దుల కుంట ఉన్నత పాఠశాల లో చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.ఉపాధ్యాయులు మాట్లాడుతూ సావిత్రిబాయి చేసిన కృషి త్యాగాన్ని కొనియాడారు.బాలికలు సావిత్రి బాయి పూలే ను స్ఫూర్తి తో ముందుకు నడవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు హరీష్ రెడ్డి,ఉపాధ్యాయులు కడారి దశరథ్,చంద్రశేఖర్ రావు,టి.నరేందర్ భూమారెడ్డి ముర్తూజాఖాన్ విద్యార్థులు పాల్గొన్నారు.

### తలమడుగులో

**ప్రజాపక్షం/తలమడుగు:** చదువుల తల్లి జ్ఞాన జ్యోతి సావిత్రి బాయి పూలే 194వ జయంతిని,పురస్కరించుకొని,జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సుంకిడి లో ఘనంగా సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.సావిత్రిబాయి పూలే వేషాధారణలో పదిమంది అమ్మాయిలు ఆకర్షణగా నిలిచారు.అలాగే మొదటి ముస్లిం మహిళ ఉపాధ్యాయురాలు ఫాతిమా బేగ్ వేషధారణలో ఆరవ తరగతి అమ్మాయి అందర్నీ అలరించింది.అలాగే చదువుల తల్లి సావిత్రిబాయి పూలే పాటపై 30 మంది విద్యార్థిని విద్యార్థులు యోగ్ చాపు ప్రదర్శన ఉత్రూత లూగించింది.పాఠశాల హిందీ ఉపాధ్యాయులు మాలి మహా సంఘం రాష్ట్ర అధ్యక్షుడు సుకుమార్ పేట్కులే విద్యార్థులకు క్విజ్ పోటీలను నిర్వహించారు.అలాగే సావిత్రిబాయి పూలే దంపతుల చిత్రపటాలను 18 మంది వేసి ముగ్గురు ప్రథమ,ద్వితీయ,తృతీయ బహుమతులను గెలుచుకున్నారు.ప్రాథమిక పాఠశాల మహిళా ఉపాధ్యాయురాలు వాణిని,సన్మానించి సత్కరించారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ స్వామి,రిటైర్డ్ ప్రధాన ఉపాధ్యాయులు బి.గజానంద్,వై.రామ్ రెడ్డి,శ్రీనివాస్ రెడ్డి,నాఫ్టేవ్ విద్యాకమిటీ చైర్మన్ రమాకాంత్ ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

### లోకేశ్వరంలో

**ప్రజాపక్షం/లోకేశ్వరం :** మహిళా ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా లోకేశ్వరం మండలం వ్యాప్తంగా ప్రాథమిక పాఠశాలలో హైస్కూల్లో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.అలాగే రాజుర లో ఆడపిల్లల లైంగిక వేధింపుల పట్ల గుడ్ టచ్‌బ్యాడ్ టచ్ కార్యక్రమంపై అవగాహన కల్పిస్తూ లైంగిన వేధింపుల నుండి ఏలా కాపాడుకోవాలని సూచనలు సలహాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఎంఈఓ చంద్రకాంత్,పిఆర్టియు నాయకులు నరేంద్రబాబు,కె.రాజేందర్,రాజారామ్,జిల్లా రాష్ట్ర బాధ్యులు సురేష్ రావ్,అశోక్ రెడ్డి,హెచ్ఎం జెల్ల రాజేశ్వర్,ఉపాధ్యాయులు మహిళా ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

### కుంటాలలో

**ప్రజాపక్షం/కుంటాల:** మండల కేంద్రంలోని సృజన విద్యానిలయం,శాంతినికేతన్ పాఠశాలలో వాసవి విద్యాసంస్థలలో శుక్రవారం మహిళా ఉపాధ్యాయ దినోత్సవం ఘనంగా నిర్వహించారు.సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.అనంతరం పాఠశాలలోని ఉపాధ్యాయినులను ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు కొత్త కాపు గంగన్న మాట్లాడుతూ...ఆధునిక భారతదేశంలో మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలిగా ఆమె పేరుగాంచారు.పీడిత ప్రజలు ముఖ్యంగా స్త్రీల విద్యాభివృద్ధికి కృషి చేసిన తొలితరం మహిళా ఉద్యమకారిణిగా గుర్తింపు పొందారన్నారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ సంతోష్,గట్టుపల్లి శ్రీనివాస్,కదార్ల హరిప్రసాద్,జానకిరామ్,అధ్యాపకులు,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## సభ్యత్వ నమోదుకు విశేష స్పందన..

**ప్రజాపక్షం/బైంసా:** బైంసా పట్టణంలో నిర్వహించిన టియుడబ్ల్యూజె (ఐజెయు) సభ్యత్వ నమోదుకు విశేష స్పందన లభించింది.శుక్రవారం జిల్లా అధ్యక్షుడు కొందూరి రవీందర్,రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ఎస్.ప్రమోద్ రెడ్డి,ఉపాధ్యక్షుడు గుమ్మూల అశోక్,జిల్లా కార్యదర్శి మనోజ్,జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ యోగేష్ కుమార్ ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదును నిర్వహించారు.జిల్లా అధ్యక్షుడు కొందూరి రవీందర్ మాట్లాడుతూ మహాసభ అనంతరం జర్నలిస్టులకు ఇన్సూరెన్స్ కల్పించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు.

# మహిళా చదువు ద్వారానే సామాజిక న్యాయం : సావిత్రిబాయి ఫూలె



**ప్రజాపక్షం/రామడుగు:** నేషనల్ హ్యూమన్ రైట్స్ సామాజిక సేవ సామాజిక న్యాయం ఆద్వర్యంలో భారతదేశ మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రి బాయి పూలే జయంతి వేడుకలను మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ హైస్కూల్‌లో ఘనంగా నిర్వహించారు. ఆమె చిత్రపటానికి పూలతో నివాళులర్పించి స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయులు పద్మజ, ఉపాధ్యాయులకు అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ జెట్‌పల్లి లక్ష్మి చేతుల మీదుగా శాలువాతో సత్కరించి భారత రాజ్యాంగ పుస్తకాన్ని అందజేశారు.నేషనల్ హ్యూమన్ రైట్స్ సామాజిక న్యాయం సామాజిక సేవ చొప్పదండి నియోజకవర్గం అధ్యక్షుడు జెట్టిపల్లి అనిల్ కుమార ప్రధాన కార్యదర్శి తడగొండ ప్రవీణ్ కుమార్, నాయకులు కొత్తూరు రాజయ్య, జెట్టిపల్లి మురళి, రామడుగు పర్శరాములు, ఉపాధ్యాయులు, విధ్యార్థులు పాల్గొన్నారు.



**ప్రజాపక్షం/కరీంనగర్:** కరీంనగర్‌లోని మానేరు విద్యాసంస్థలలో శుక్రవారం నిర్వహించిన సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. మానేరు విద్యాసంస్థల డైరెక్టర్ కడారి సునీతరెడ్డిని పాఠశాలకు చెందిన మహిళా ఉపాధ్యాయులు ఘనంగా సత్కరించారు. మానేరు విద్యాసంస్థల అధినేత కడారి అనంతరెడ్డితో పాటు ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, విధ్యార్థులు పాల్గొన్నారు.



**జమ్మికుంట:** మహిళా చదువు ద్వారానే సామాజిక న్యాయం జరుగుతుందని వంద సంవత్సరాల క్రితమే విద్య యొక్క ప్రాముఖ్యాన్ని గుర్తించి, జీవితాంతం అందుకోసం కృషి చేసిన మహనీయురాలు స్ఫూర్తి ప్రధాత సావిత్రిబాయి పూలే అని ప్రిన్సిపాల్ మహమ్మద్ అంకూస్ అన్నారు. జమ్మికుంటలోని గార్డియన్ పాఠశాలలో సావిత్రిబాయి పూలే జయంతి సంధర్భంగా ఘన నివాళులర్పించి ఆమె సేవలను కొనియాడారు.మహిళా ఉపాధ్యాయులను పూలమాలలతో సన్మానించారు. కార్యకరమంలో మహిళా ఉపాధ్యాయులు పానుగంటి సౌజన్య, స్వప్న, మమత, శ్రీలత, అలేఖ్య తదితరులున్నారు.



**ప్రజాపక్షం/ఇల్లందకుంట:** ఇల్లందకుంట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు సావిత్రిబాయి పూలే జయంతి ఉత్సవాలను మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా ఘనంగా నిర్వహించారు. ఈ సంధర్భంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మహిళా ఉపాధ్యాయులుగా ఉన్న జి.అన్నపూర్ణ, జె.రాధికా రాణి, సిహెచ్. కౌసల్య, డి. ఉమాదేవిలను ఘనంగా సన్మానించారు. పాఠశాల ప్రధానోపాద్యాయులు కె.జయప్రకాష్, ఉపాధ్యాయులు సిహెచ్ వేణు, శంకర్, సమ్మిరెడ్డి, సత్యనారాయణ, సురేష్, మనోహర్‌రెడ్డి, కౌసల్య, అన్నపూర్ణ, ఉమాదేవి, సుధాకర్, రామకృష్ణ, విశ్వతేజ పాల్గొన్నారు.

**కరీంనగర్:** సావిత్రిబాయి పూలే జయంతిని పురస్కరించుకుని కరీంనగర్‌లోని హనుమాన్ నగర్ బ్లూబెల్స్ పాఠశాలలో శుక్రవారం మహిళ ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు జరిపారు. పాఠశాల ప్రిన్సిపాల్ సునీత మనోహర్‌రెడ్డి సావిత్రిబాయి చిత్రపటానికి నివాళులర్పించారు. పాఠశాలలో పనిచేస్తున్న మహిళా ఉపాధ్యాయులు పాల్గొన్నారు.




**ప్రజాపక్షం/రామగిరి :** రామగిరి మండల కేంద్రంలోని స్థానిక శ్రీపాద భవన్ (ఐఎన్‌టియుసి భవనం)లో రామగిరి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రొడ్డ బాపన్న, టౌన్ అధ్యక్షులు కాటం సత్యం ఆధ్వర్యంలో ముట్ట ముదటి మహిళ ఉపాద్యాయురాలు సావిత్రి బాయి పూలే జయంతి శుక్రవారం ఘనంగా నిర్వహించారు. అనంతరం సావిత్రి బాయి పూలే చిత్రపటానికి నివాళులర్పించారు.



**వేములవాడ:** సవిత్రీబాయి పూలే జయంతిని పురస్కరించుకొని ఆమె చేసిన సేవలను కొనియాడారు. ప్రభుత్వ బాలికలపాఠశాలలో పనిచేసే మహిళా ఉపాధ్యాయులు టి. మాధవి, కె.రాధిక, సీ.హెచ్.అరుంధతి, ఏ. సరళ, టి.సరిత, ఎన్.స్వాతి లను మై వేములవాడ చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో సత్కరించి జ్ఞాపికను అందజేశామని ట్రస్టు నిర్వాహకులు మధు మహేష్ అన్నారు. ట్రస్టు సభ్యులు డాక్టర్ రవీందర్ మాట్లాడారు.ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు, మండల విద్యాధికారి బి.బన్నాజితో పాటు పాఠశాల సిబ్బంది, బాలరాజు, యాదగిరి, ట్రస్టు సభ్యులు మధు మహేష్, నగుబోతు రవీందర్, డాక్టర్. బెజ్జంకి రవీందర్, గొంగళ్ళ రవికుమార్, పొలాస రాజేందర్, తోట రాజు, పసుల శ్రీనివాస్ పాల్గొన్నారు.



**బాన్సువాడ :** మహిళా ఉపాధ్యాయినిగా సావిత్రిబాయి ఫూలే చేసిన సేవలు ఎనలేనివని ఆమె జీవితాన్ని ఆదర్శంగా తీసుకొని ప్రతి ఒక్కరు సమాజంలో ఉన్నత స్తానానికి ఎదగాలని మునిసిపల్ వైస్ ఛైర్మన్ షేక్ బేర్ అన్నారు. శుక్రవారం బాన్సువాడ పట్టణంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో సావిత్రిబాయి ఫూలే జయంతిని పురస్కరించుకొని ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ వైస్‌ఛైర్మన్ జుబేర్, నాయకులు మోచి గణేష్, రమేష్ యాదవ్, గౌస్, మౌలా తదితరులు పాల్గొన్నారు.



**బాన్సువాడ:** హైదరాబాద్‌లోని ఖైరతాబాద్‌లో అగ్రి డాక్టర్స్ డైరిని రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు, కార్పొరేషన్ ఛైర్మన్ కాసుల బాలరాజు కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సావిత్రిబాయి ఫూలే జయంతిని పురస్కరించుకొని ఆమె చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కార్పొరేషన్ చైర్మన్ కాసుల బాలరాజు మాట్లాడుతూ రాష్ట్రం వ్యవసాయ ఆధారిత రాష్ట్రమని వ్యవసాయ రంగాన్ని బలోపేతం చేసేందుకు వ్యవసాయ ఉద్యోగుల పాత్ర ఎంతో ఉంటుందని, వ్యవసాయ రంగాన్ని బలోపేతం చేయడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. రాష్ట్రాన్ని వ్యవసాయ రంగంలో ప్రథమ స్థానంలో ఉంచేందుకు అధికారులు సమన్వయంతో కలిసి పనిచేసి రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిద్దామన్నారు. అన్ని ఉద్యోగుల సమస్యలను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకువెళ్ళి త్వరితగతిన పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో కార్పొరేషన్ వైస్ ఛైర్మన్ రాములు, సంబంధిత అధికారులు, వ్యవసాయ శాఖ ఉద్యోగులు, తదితరులు పాల్గొన్నారు.



**ప్రజాపక్షం/బోధన్:** బోధన్ పట్టణంలోని మధుమలాంచ ప్రభుత్వ ప్రాథమిక ఉన్నత పాఠశాలలో సావిత్రి బాయి పూలే జయంతి వేడుకలను శుక్రవారం నిర్వహించారు. పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు సావిత్రి బాయి చిత్రపటానికి నివాళులు అర్పించారు. అనంతరం వారు మాట్లాడారు. తొలి మహిళ ఉపాధ్యాయురాలు సావిత్రి బాయి పూలే అని, ఆమె ఆశయాలను కొనియాడారు. ప్రధాన ఉపాధ్యాయులు నరేందర్ ఉపాధ్యాయినీలకు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఉపాధ్యాయులు శ్యామల, స్వప్న, రత్న, హేమలత, జయంతి, శ్రావణి, స్వరూప, వికాస్, నవీన్, అఖిలేష్ తదితరులు పాల్గొన్నారు.



**మోర్తాడ్:** నిజామాబాద్ జిల్లా మోర్తాడ్ మండలంలోని పాలెం జిల్లా పరిషత్ పాఠశాలలో, మోర్తాడ్‌లోని బాలికల ఉన్నత పాఠశాల, బాలికల ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం సావిత్రి బాయి పూలే జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. మండలంలోని తిమ్మాపూర్ గ్రామ జిల్లా పరిషత్ పాఠశాలలో సావిత్రి బాయి పూలే జయంతి సందర్భంగా మహిళ ఉపాధ్యాయ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు మోర్తాడ్ మండల విద్యాధికారి సమ్మిరెడ్డి అధ్యక్షతన విద్యార్థులకు వ్యాస రచన పోటీలు నిర్వహించి, బహుమతులను ప్రధానం చేశారు.మహిళ ఉపాధ్యాయునులు విజయ కుమారి, స్వరూప రాణి, సింధుజలతో పాటు ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయునులు నిశితలను ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు.




**ప్రజాపక్షం / నందిపేట్ :** నందిపేట్ మండల కేంద్రంలో శుక్రవారం కృష్ణవేణి పాఠశాలలో సావిత్రిబాయి ఫూలే జయంతి సందర్భంగా జాతీయ మహిళా ఉపాధ్యాయ దినోత్సవం జరుపుకున్నారు. మహిళా ఉపాధ్యాయులను పాఠశాల యాజమాన్యం సన్మానించింది. సావిత్రిబాయి ఫూలే తొలి మహిళా ఉపాద్యాయురాలని, స్ఫూర్తిప్రదాత అని ప్రిన్సిపాల్ రాజేశ్వర్ కొనియాడారు. మాధురి, బండి రామాగౌడ్, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

**నిజామాబాద్ ప్రతినిధి :** సావిత్రిబాయి ధీరత్వం మహిళాభ్యున్నతికి మాణిహారమని, స్త్రీల విద్యాభివృద్ధికి సాధికారతకు కృషి చేసిన తొలితరం మహిళా ఉద్యమకారిణి, అట్టడుగు వర్గాల్లో విజ్ఞానాన్ని, చైతన్యం నింపటానికి సర్వస్వం త్యాగం చేసిన మహోన్నతమైన గొప్ప శక్తి సావిత్రిబాయి పూలే అని సత్యశోధక్ పాఠశాల ప్రిన్సిపాల్ ఆర్.నర్సయ్య అన్నారు. దేశ తొలి మహిళ ఉపాధ్యాయిని, సామాజిక ఉద్యమకారిణి చైతన్య మూర్తి సావిత్రిబాయి పూలే 194వ జయంతి, మహిళా ఉపాధ్యాయ దినోత్సవాన్ని సత్యశోధక్ పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. ముందుగా ప్రిన్సిపాల్ ఆర్.నర్సయ్య పాఠశాల మహిళా ఉపాధ్యాయ సిబ్బందితో కలిసి సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా నర్సయ్య మాట్లాడుతూ సామాజిక అసమానతలను రూపుమాపుటకు మహిళా సాధికారతకు, హక్కుల సాధనకు భర్త మహాత్మ జ్యోతిరావు పూలేతో కలిసి విశేష కృషి చేసిన క్రాంతిరేఖ సావిత్రిబాయి పూలే అన్నారు. ప్రభుత్వం సావిత్రిబాయి పూలే జయంతిని మహిళ ఉపాధ్యాయ దినోత్సవంగా ప్రకటించడం హర్షణీయమన్నారు. మహనీయుల ఆశయాలు, లక్ష్యాలు నెరవేర్చటంలో ప్రతి ఒక్కరం భాగస్వాములు కావలన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు వ్యాసరచన, వక్తృత్వ పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులను ప్రదానం చేశారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

**ఎడపల్లి:** ఎడపల్లి మండలంలోని ప్రభుత్వ పాఠశాలలో, గురుకుల పాఠశాలలో సావిత్రి బాయి పూలే 194జయంతిని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ముందుగా ఉపాధ్యాయులు, విద్యార్థులు సావిత్రి బాయి పూలే చిత్ర పటానికి నివాళులు అర్పించారు. పలువురు ఉపాధ్యాయులు మాట్లాడారు. విద్యార్థులు సావిత్రి బాయి పూలే స్ఫూర్తితో చదువుకోవాలని ఆకాంక్షించారు. అలాగే పలు పాఠశాల్లో మహిళ ఉపాధ్యాయులనుసన్మానించారు. కార్యక్రమంలో పాఠశాలల ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.



**ఎడపల్లి:** తొలి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రి భాయి పూలే జయంతిని ఎడపల్లి మండలం కేంద్రంలో అంబేద్కర్ విగ్రహం వద్ద ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు డల్లా సురేష్‌తోపాటుపలువురునాయకులు, బోధన్ మార్కెట్ కమిటి డైరెక్టర్ బొబ్బిలి శ్రీనివాస్‌లు సావిత్రి బాయి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.



**ప్రజాపక్షం/తాండూర్ :** తాండూర్ మండలంలోని తంగళ్లపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం సావిత్రి బాయి పూలే 194వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సావిత్రిబాయి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మండల విద్యాధికారి ఎం. మల్లేష్ మాట్లాడుతూ భారతదేశ తొలి మహిళా ఉపాధ్యాయురాలిగా సావిత్రిబాయి పూలే సామాజిక రుగ్మతలను నిరసిస్తూ ఉద్యమించారని ఆమె అందించిన స్ఫూర్తితో మహిళలు చదువుల్లో ప్రతిభ చాటుతూ పోరాటాలలో ముందు వరుసలో నిలవాలని మహిళలు సావిత్రిబాయి జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. అనంతరం పాఠశాలలో పనిచేస్తున్న మహిళా ఉపాధ్యాయులు అరుణ, పర్వీన్ సుల్తాన్ లను సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

**జన్నారంలో...**

జన్నారం మండల కేంద్రంలోని రాఘవేంద్ర కరిమల జూనియర్ కళాశాల, రాఘవేంద్ర లిటిల్ హాన్స్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ లో శుక్రవారం రోజున సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా వారికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం మహిళ అధ్యాపకులను ఘనంగా సన్మానించి సావిత్రిబాయి పూలే చేసిన సేవలను విద్యార్థిని విద్యార్థులకు వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాఘవేంద్ర విద్యాసంస్థల చైర్మన్ ఎర్ర చంద్రశేఖర్, రాఘవేంద్ర విద్యా సంస్థల కరస్పాండెంట్ ఎర్ర సంపత్, కళాశాల ప్రిన్సిపల్ లచ్చన్న, పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీనివాస్, డీన్ హేమలత షిండే, కళాశాల, పాఠశాల అధ్యాపక బృందం విద్యార్థులు పాల్గొన్నారు.

**శ్రీరాంపూర్‌లో...**

ఏరియాలోని ఆర్‌కె6 గని యందు సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. బిసి సంఘ అసోసియేషన్ కోకన్వీనర్ చిరంజీవి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో అధికారులు, బిసి సంఘం నాయకులు పాల్గొని సావిత్రిబాయి పూలే చిత్రపటానికి నివాళులు అర్పించారు.

## అంగన్వాడి కేంద్రంలో అన్నప్రాసన

**ప్రజాపక్షం/చందుర్తి :** మండలం లోని మల్యాల గ్రామంలో మూడవ అంగన్వాడి కేంద్రంలో శుక్రవారం చిన్నారులకు అన్నప్రాసన కార్యక్రమం నిర్వహించినట్లు అంగన్వాడి ఉపాధ్యాయురాలు అనిత తెలిపారు. ఈ సంధర్భంగా ఆమె మాట్లాడుతూ అంగన్వాడి కేంద్రాలను గ్రామ ప్రజలు వినియోగించుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల ప్రధానోపాద్యాయులు లక్ష్మ ణ్,సునీత మేడం,అంగన్వాడి ఉపాధ్యాయురాలు మంజుల పాల్గొన్నారు.

## ఏఎంసి డైరెక్టర్‌ని సన్మానించిన చిత్రకారులు

**ప్రజాపక్షం/చందుర్తి:** రుద్రంగి వ్యవసాయ మార్కెట్ కమీటి డైరెక్టర్‌గా ఇటీవల ఎన్నకోబడిన చిత్రకారుడు ఇందూరి మధుని తెలంగాణా పేయింటింగ్ చిత్రకారుల సంక్షేమ సమితి ఆధ్వర్యంలో శుక్రవారం మండలంలోని మర్రిగడ్డ గ్రామంలో ఘనంగా సత్కరించారు. రాష్ట్ర అధ్యక్షులు వెంగళ జ్ఞానేశ్వర్, రాష్ట్ర ప్రచార కార్యదర్శి గజ్జెల సాగర్, సీనియర్ చిత్రకారులు గడ్డం కళా సాగర్, సర్ధార్ వెంకన్న పాల్గొన్నారు.

## శ్రీ లక్ష్మీ నరసింహస్వామిని దర్శించుకున్న ప్రభుత్వ విప్



**ప్రజా పక్షం /రుద్రంగి:** రుద్రంగి మండల కేంద్రంలో ప్రహ్లాద పర్వతంపై కొలువుదీరిన శ్రీ లక్ష్మి నరసింహ స్వామి ని శుక్రవారం ప్రభుత్వ విప్,వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ దర్శించుకున్నారు.. ఆలయ కమిటీ సభ్యులు ప్రభుత్వ విప్‌కు ఘనస్వాగతం పలికారు.. స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు..అనంతరం ఆలయ కమిటీ సభ్యులు ఘనంగా సన్మానించారు. ఆది శ్రీనివాసు మా ట్లాడుతూ స్వామి వారి ఆశీస్సులతో ప్రజలంతా ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో ఉండాలని సకాలంలో వర్షాలు సమృద్ధిగా కురిసి రైతులు పాడిపంటలతో సంతోషంగా ఉండాలని వేడుకున్నారు.

## శబరిమలై బయల్దేరిన అయ్యప్ప బృందం

**ప్రజా పక్షం /వేములవాడ:** వేములవాడ పట్టణంలో 40 రోజులుగా నియమ నిష్టలతో ఏక భుక్తం చేస్తూ స్వామివారిని స్మరిస్తూ మండల కాలం దీక్ష పూర్తి చేసుకొని తలపై ఇరుముడితో శబరిమలై ప్రయాణానికి సిద్ధమైన వేములవాడ అయ్యప్ప బృందం శుక్రవారం రోజున భీమేశ్వర స్వామి ఆలయంలో భక్తి శ్రద్దలతో కుటుంబ సభ్యులతో కలిసి ఇరుముడి కట్టుకొని శబరిమలై ప్రయాణాన్ని ప్రారంభించారు. కేరళ రాష్ట్రంలో కొలువై ఉన్న హరిహర సుతుడు అయ్యప్ప స్వామి దివ్యదర్శనానికి నువ్వుగూరి మహేష్ గురు స్వామి, కపిల్ శ్రీనివాస్ గురు స్వాములతో కలిసి బయలుదేరిన అయ్యప్పలు, కన్నె స్వాములు,కత్తి స్వాములు, గంట స్వాములు, గధా స్వాములు, పెరు స్వాములు ఇరుముడిని అప్పగించి స్వామి వారిని దర్శించుకుంటారు.



# కార్మికులు సమ్మె చేస్తుంటే.. కమిషనర్ విదేశాలకు!



**ప్రజాపక్షం/నిజామాబాద్ ప్రతినిధి :** కార్మికులు సమ్మె చేస్తుంటే కమీషనర్ విదేశాలకు వెళ్లటం నిర్లక్ష్యానికి నిదర్శనమని సిపిఐ జిల్లా కార్యదర్శి సుధాకర్, ఎఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి ఓమయ్య అన్నారు. శుక్రవారం 3వ రోజు సమ్మెలో భాగంగా ఒంటికాలుపై నిలబడి నిరసన తెలుపి వంటావార్పు నిర్వహించారు. ఈ సమ్మె శిబిరానికి సీపీఐ నాయకులు రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం నాయకులు మద్దతుతెలిపి సమ్మె శిబిరంలో పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో దేవేందర్, పార్థసారథి, అంజలి, రాజమల్లు, రాజేందర్, కిరణ్‌కుమార్, ప్రవీన్, కైసర్, నాగరాజు, జావిద్, రాజు, వాజిద్, చంద్రమ్మ, సాయిలు, కార్మికులు పాల్గొన్నారు.

**ఈనాటి మహిళలకు ఆదర్శం సావిత్రిబాయి :**

ఈనాటి మహిళలు చదువు నేర్చుకుని ఉన్నత స్థానాలకు వెళుతున్నారంఏట సావిత్రిబాయి పూలే ఆదర్శమని జిల్లా కార్యదర్శి సుధాకర్ అన్నారు. శుక్రవారం పూలే 194 వ జయంతి సందర్బంగా సీపీఐ ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో నాయకులు రఘురాం, ఓమయ్య, అంజలి, ఫిరోజ్ అలీ, దేవేందర్, సాయినాథ్ పాల్గొన్నారు.

## రేషన్ డీలర్లు లబ్ధిదారులకు సరుకులను పంపిణీ చేయాలి

**జిల్లా పౌరసరఫరాల అధికారి జితేందర్ రెడ్డి**



**ప్రజాపక్షం /జగిత్యాల రూరల్ :** జగిత్యాల పట్టణంలోని వివిధ చౌక దరల దుకాణాలను శుక్రవారం రోజున జగిత్యాల జిల్లా పౌరసరఫరాల అధికారి ఎస్.జితేందర్ రెడ్డి ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా పౌరసరఫరాల అధికారి మాట్లాడుతూ చౌక ధర దుకాణాలలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా పంపిణీ చేయుచున్న పోర్టిపైడు బియ్యం గురించి కార్డుదారులకు అవగాహన కల్పించినారు. ప్రభుత్వం ద్వారా సరఫరా చేయబడే నాణ్యమైన బియ్యం, ఇతర వస్తువులను రేషన్ షాప్ డీలర్లు సక్రమంగా లబ్ధిదారులకు పంపిణీ చేయాలని, ఒకవేళ రేషన్ షాప్ డీలర్లు తూకంలో కానీ, పంపిణీ చేయడంలో కానీ అవకతవకలకు పాల్పడిన, సరైన సమయపాలన పాటించకపోయిన, సరుగుల గురించి ప్రదర్శింపబడు ధరల పట్టిక ఏర్పాటు చేయాలని వీటిని అతిక్రమించిన అట్టి రేషన్ డీలర్ల పై తగిన చర్యలు తీసుకోబడతాయని, కార్డుదారులతో మర్యాదపూర్వకంగా వ్యవహరించాలని రేషన్ డీలర్లలను జగిత్యాల జిల్లా పౌరసరపరాధికారి ఎస్. జితేందర్ రెడ్డి ఆదేశించారు. వారి వెంట జగిత్యాల పౌరసరఫరా నాయబ్ తహసీల్దార్, సంబధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## అక్షర సత్యం... 'ప్రజాపక్షం'...!



**ప్రజాపక్షం/అంతర్గాం :** పేదల పక్షాన నిలబడ్తూ అక్షర సత్యాలతో వార్త కథనాలు రాస్తూ ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేస్తున్న ప్రజాపక్షం జాతీయ పత్రిక ముందువరుసలో ఉందని అంతర్గాం తహసీల్దారు తూము రవీందర్ పటేల్ అన్నారు. శుక్రవారం అంతర్గాం తహసీల్ కార్యాలయంలో ప్రజాపక్షం నూతన సంవత్సరం 2025 క్యాలెండర్, డైరీలను ఆయన ఆవిష్కరించారు. సమాజ శ్రేయస్సు కోసం నిస్వార్థంతో పనిచేస్తున్న వామపక్షవాదుల ప్రజా గొంతుక అయిన ప్రజాపక్షం పాత్రికేయులను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టు డీఈ బుచ్చిబాబు, ప్రజాపక్షం గోదావరిఖని ఆర్‌సి ఇన్‌ఛార్జి, అంతర్గాంరామగుండం ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు పంజాల రాధాస్వామిగౌడ్, ప్రజాపక్షం అంతర్గాం మండల పాత్రికేయుడు, ప్రెస్‌క్లబ్ ప్రధాన కార్యదర్శి సందూరి చంద్రమౌళి, రామగుండం, పాలకుర్తి మండలాల పాత్రికేయులు కాంపెల్లి మల్లిఖార్జున స్వామి, దాసరి విష్ణుకుమార్‌లు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే

**ప్రజాపక్షం / నందిపేట్ :** నందిపేట్ మండలంలోని అయిలాపూర్ గ్రామంలో ఇటీవలే అనారోగ్యంతో చనిపోయిన బాధిత కుటుంబాలను, ప్రమాదంలో గాయపడిన వారిని ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి శుక్రవారం పరామర్శించారు. అయిలాపూర్ గ్రామానికి చెందిన బొంత పోశెట్టి, జంగం గంగు అనారోగ్యంతో మృతి చెందారు. వారి కుటుంబాలకు ధైర్యం చెప్పారు. కంటం గ్రామానికి చెందిన అంబేమ్ అశోక్ తల్లిని అయిలాపూర్ గ్రామంలో సకినం గోపి ప్రమాదంలో కాలు గాయాలు కావడంతో ఆయనకు దైర్యం చెప్పి ఏమైనా సహకారం కావాలంటే తన దృష్టికి తేవాలని చెప్పారు. అలాగే ఇదే గ్రామానికి చెందిన పిస్క చరణ్ ఇంట్లో కిరాయి ఉన్న వడ్ల రాజు కిరాణం కరెంటు షార్టు సర్క్యుట్‌తో ఫ్రిడ్జ్, టివి కిరాణం దుకాణంలో సరుకులు కాలి నష్టం జరిగింది. కాలిపోయిన కిరాణం ఇంటిని ఎమ్మెల్యే చూసి బాధ వ్యక్తం చేశారు. ప్రభుత్వం నుంచి తగిన సహాయం అందేలా చూస్తానని హామీ ఇచ్చారు. ఆయన వెంట మల్లయ్య, పిస్క కుశల్, కస్ప శ్యాం, సిద్దాపూర్ సంజీవ్, సకినం రమేష్, ఉప్పరి సాయారెడ్డి, బిజెపి నాయకులు కార్యకర్తలున్నారు.

## 7న జిల్లా పార్లమెంట్ విస్తృతస్థాయి సమావేశం



**ప్రజాపక్షం/నిజామాబాద్ ప్రతినిధి:** కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో డిచ్‌పల్లి గ్రామంలోని కెవిఎస్ఆర్ గార్డెన్‌లో కాంగ్రెస్ పార్టీ జిల్లా పార్లమెంట్ విస్తృత స్థాయి సమావేశం నిర్వహించనున్నట్లు రాష్ట్ర సహకార యూనియన్ లిమిటెడ్ చైర్మన్, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మానాల మోహన్‌రెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథులుగా రాష్ట్ర కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ మహేష్‌కుమార్‌గౌడ్, రాష్ట్ర కాంగ్రెస్ ఇన్‌చార్జి దీప్‌దాస్ మున్షీ, జిల్లా ఇన్‌చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు, మాజీ మంత్రి, బోధన్ నియోజకవర్గ ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్‌అలీ, ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి, రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి హాజరు కానున్నారని తెలిపారు. కార్యక్రమంలో ఎమ్మెల్యేగా పోటీ చేసిన అభ్యర్థులు వివిధ రాష్ట్ర కార్పోరేషన్ చైర్మన్లు, పీసీసీ డెలిగేట్స్, డీసీసీ డెలిగేట్స్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు, జిల్లా కార్యవర్గ సభ్యులు, వివిధ మార్కెట్ కమిటీ చైర్మన్లు, మున్సిపల్ కార్పోరేటర్లు, డివిజన్ అధ్యక్షులు పాల్గొంటారని తెలిపారు.

## ముగ్గుల పోటీలను విజయవంతం చేయండి : సహకార సంఘం చైర్మన్

**ప్రజాపక్షం/హుస్నాబాద్:** నూతన సంవత్సర సంక్రాంతి వేడుకల సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే, మంత్రి పొన్నం ప్రభకర్ అదేశాల మేరకు మూడు రోజుల పాటు నిర్వహిస్తు్న ముగ్గుల పోటీలను మండలంలోని ప్రజలు అందరు పాల్గోన్ని విజయవంతం చేయాలని హుస్నాబాద్ సహకార సంఘం చైర్మెన్ బొల్లిశెట్టి శివయ్య పిలుపునిచ్చారు. శక్రవారం పట్టణంలోని మార్కెట్‌యార్డులో నిర్వహించిన ముగ్గుల పోటీలను ప్రారంబించారు. తొలిరోజు పట్టణంలోని 7 వార్డులకు చెందిన 61 మంది మహిళలకు ముగ్గుల పోటీల్లో పాల్గోన్నారు. ఈ సందర్భంగా అయన పోటీల్లో పాల్గోన్నా ప్రతి ఒక్కరికి ప్రోత్సహక బహుమతులను అందించారు.శనివారం , అదివారం రెండు రోజులు స్తానిక మున్సిపల్ కార్యాలయ అవరణలో నిర్వహిస్తున్నట్లు అయన తెలిపారు. ఈ రెండు రోజుల్లో పాల్గోన్న వారికి ప్రోత్సహక బహుమతుల అందించి చివరి రోజు అన్ని గ్రామాల మరియు పట్టణంలోని పాల్గోన్న వారిమొక్క ప్రతిభను గుర్తించి మంత్రి చేతుల మీదుగా 1 నుండి 5 బహుమతులను అందిస్తామని పేర్కోన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఫ్లోర్ లిడర్ చిత్తారి పద్మరవిందర్, మార్కెట్ కమీటి చైర్మెన్ తిరుపతిరెడ్డి, వైస్‌చైర్మెన్ బంక చందు, కౌన్సిలర్లు రాజు,కొమటి స్వర్ణలత,మెప్మాలిడర్లు,మహిళగ్రూపుల లిడర్లు పాల్గోన్నారు.

## ఎజిపిని అభినందించిన సీనియర్, జూనియర్ సివిల్ జడ్జిలు

**ప్రజా పక్షం /వేములవాడ టౌన్:** వేములవాడ సీనియర్ సివిల్ కోర్టు అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్ (ఏజీపీ)గా శుక్రవారం బాధ్యతలు చేపట్టిన బొడ్డు ప్రశాంత్‌కుమార్‌ను సీనియర్ సివిల్ జడ్జ్ లక్ష్మ ణాచారి, జూనియర్ సివిల్ జడ్జ్ జ్యోతిర్మయిలు అభినందించారు. ఈ కార్యక్రమంలో ఏపీపీ గడ్డం లక్ష్మ ణ్, బార్ అసోసియేషన్ అధ్యక్షులు గుడిసె సదానందం, ప్రధాన కార్యదర్శి అవధూత రజనీకాంత్, న్యాయవాదులు నేరెళ్ల తిరుమల్‌గౌడ్, కే.విద్యాసాగర్‌రావు, రేగుల దేవేందర్, లింగాల నారాయణరావు, పురుషోత్తం, కిషోర్‌రావు, పొత్తూరి అనిల్ కుమార్, పెంట రాజు, నేధురి అభిలాష్, బొడ్డు దేవయ్య, కందుల క్రాంతికుమార్, సుజాత, అన్నపూర్ణ, చంద్రికలు పాల్గొన్నారు.

## మంజీరా వంతెనపై నుంచి దూకి వ్యక్తి మృతి

**ప్రజాపక్షం / బాన్సువాడ :** బాన్సువాడ మండలంలోని బుడ్మి గ్రామానికి చెందిన మృతరి సాయిలు అనే వ్యక్తి కుటుంబ కలహాలతో శుక్రవారం మంజీర నదిలో దూకి ఆత్మహత్య చేసుకున్నారు. సంఘటన స్తలికి చేరుకున్న పోలీసులు కేసు నమోదు చేసి మృత దేహాన్ని పోస్టుమార్టంనిమిత్తం బాన్సువాడ ఏరియా ఆసుపత్రికి తరలించారు.

## మహిళా సంఘాల సభ్యులు వ్యాపారరంగంలో ఎదగాలి

**జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ అధికారి రఘు వరణ్**

**ప్రజాపక్షం /జగిత్యాల రూరల్ :** జగిత్యాల రూరల్ మండలంలోని పొలాస, పోరండ్ల, లక్ష్మి పూర్ గ్రామాల్లో మహిళా సంఘాల సభ్యులు నిర్వహిస్తున్న ఆయా యూనిట్స్ లను పరిశీలించిన జగిత్యాల జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ అధికారి రఘు వరణ్. పొలాస గ్రామానికి చెందిన హోటల్, పోరండ్ల గ్రామంలో డైరీ యూనిట్, కిరణం జనరల్ స్టోర్, లక్ష్మి పూర్ గ్రామంలో పిండి గిర్నీ, మ్యారేజి క్యాపులు, కుండల తయారీ, మ్యాట్ ల తయారీ, జ్యుట్ బ్యాగుల తయారీ, కోల్డ్ ఫ్రెష్ ఆయిల్, మినీ రైస్ మిల్లు, జనరల్ స్టోర్ తదితర యూనిట్లను పరిశీలించి అమ్మకాలు, మార్కెటింగ్, ఆదాయం తదితర అంశాల గురించి సభ్యులను అడిగి తెలుసుకున్న గ్రామీణాభివృద్ధి శాఖ అధికారి. ఈ సందర్భంగా జగిత్యాల జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ అధికారి రఘు వరణ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మహిళ సంఘాల సభ్యులకు ఆర్థికంగా అభివృద్ధి చెందేందుకు పలు రకాల ఆర్థిక వనరులను సమకూరుస్తూ ప్రోత్సాహం అందిస్తుంది.

# ప్రభుత్వాసుపత్రిలో మెరుగైన వైద్యసేవలు

**ప్రజాపక్షం/బైంసా :** ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యులు, సిబ్బంది పేదలకు మెరుగైన వైద్య సేవలు అందించి ఏరియా ఆసుపత్రికి మంచి పేరు తేవాలని ఎమ్మెల్యే పవార్ రామారావ్ పటేల్ సూచించారు.శుక్రవారం ఆయన బైంసా ఏరియా ఆసుపత్రిని తనిఖీ చేసిన సందర్భంగా మాట్లాడారు.32 మంది డాక్టర్లు ఉన్న ఆసుపత్రి లో రోగులకు వైద్య సేవలు అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు.ఏవైనా సమస్యలు ఉంటే నేరుగా తనకు సంప్రదించాలన్నారు.ఆసుపత్రి లో రోగులకు అందుతున్న వైద్య సేవల పై విభాగల వారీగా



డాక్టర్ లను అడిగి తెలుసుకున్నారు.ఏరియా ఆసుపత్రికి వచ్చిన రోగులను ప్రైవేట్ కు పంపుతున్నట్లు తన దృష్టికి వచ్చిందని,మరో మారు ఫిర్యాదులు వస్తే సహించేది లేదన్నారు.అంతకు ముందు అయన ఆసుపత్రి లోని పలు విభాగాలను పరిశీలించారు.ఆసుపత్రి ఆవరణలో పార్కింగ్ సమస్యలను త్వరలో పరిష్కరిస్తామన్నారు.ఆయన వెంట ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కాశీ నాథ్ తదితరులు ఉన్నారు.

## సిసి కెమెరాలతో నేరాల నియంత్రణ

**ప్రజాపక్షం/ జైపూర్ :** సిసి కెమెరాల ఏర్పాటుతో నేరాల నియంత్రణ, నేర చేధన సులభతరం అవుతుందని శ్రీరాంపూర్ సిఐ వేణు చందర్ అన్నారు. శుక్రవారం రామారావ్ పేట గ్రామంలో కమ్యూనిటీ పోలీసింగ్ కార్యక్రమంలో భాగంగా ప్రజల సహకారంతో ఏర్పాటు చేసిన ఐదు సిసి కెమెరాలను సిఐ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒక సిసి కెమెరా వంద మంది పోలీసులతో సమానమని, కొత్త వ్యక్తులను గుర్తించడంలో నేరాలను నియంత్రణ చేయడంలో సిసి కెమెరాలు బాగా ఉపయోగపడతాయని తెలియజేశారు. మండలంలోని ప్రజలందరూ తమ తమ గ్రామాలలో స్వచ్ఛందంగా విరాళాలు సేకరించి సిసి కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని కోరారు. గ్రామంలో సిసి కెమెరాలను ఏర్పాటు చేయటంలో కృషి చేసిన క్రైమ్ టీం హెడ్ కానిస్టేబుల్ మల్లయ్య, సదానందం తో పాటు గ్రామ ప్రజలను, జైపూర్ ఎస్ఐ శ్రీధర్‌ను అభినందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి, ప్రజలు, యువకులు పాల్గొన్నారు.ఫోటోరైటప్ 02

## ఉద్యోగులకు ఎస్ఎల్‌పి లెటర్స్ అందజేత



**ప్రజాపక్షం / శ్రీరాంపూర్ :** శ్రీరాంపూర్ ఏరియా లోని ఆర్కె7 గనిలో పదోన్నతి పొందిన 33 మంది ఉద్యోగులకి సర్వీస్ లింకు ప్రమోషన్స్(ఎస్ఎల్‌పి) లెటర్స్ గని మేనేజర్ తిరుపతి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్ఎల్‌పి ప్రమోషన్ పొందిన ఉద్యోగులను అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. రానున్న మూడు నెలలలో 100శాతం ఉత్పత్తి కోసం ప్రతి ఉద్యోగి రక్షణ సూత్రాలు పాటిస్తూ ప్రమాదాలు జరగకుండా ఉత్పత్తి సాధించాలని కోరారు. అనంతరం ఎఐటియుసి డిప్యూటి జనరల్ సెక్రెటరీ వీరభద్రయ్య మాట్లాడుతూ సింగరేణిలో ఏడు సంవత్సరాలు అండర్ గ్రౌండ్ మైన్ లో పనిచేస్తూ సర్వీస్ లింక్డ్ ప్రమోషన్స్ పొందిన ఉద్యోగులకి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గని రక్షణ అధికారి సంతోష్ రావు, యూనియన్ వైస్ ప్రెసిడెంట్ కొట్టే కిషన్ రావు, ఇంజనీర్లు రమేష్, ప్రవీణ్, వెంటిలేషన్ ఆఫీసర్ జగదీష్ రావు, అండర్ మేనేజర్లు రవీందర్, రవి తేజ, సంక్షేమ అధికారి సంతన్, ఫిట్ సెక్రెటరీ మారేపల్లి సారయ్య పాల్గొన్నారు.

## నియమాలు పాటించాలి

**ప్రజాపక్షం/ కెరమేరి :** ఆటో డ్రైవర్లు, ప్యాసింజర్ వాహన చోదకులు, వాహనదారులు రోడ్డు భద్రత నియామాలు తప్పక పాటించాలని కెరిమేరి ఎస్ఐ విజయ్ కుమార్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని ఆటో స్టాండ్ వద్ద డైవర్లకు రోడ్డు ప్రమాదాల నివారణపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ వాహనాలను నడిపే సమయంలో ఆటో డ్రైవర్లు మద్యం సేవించరాదని, సెల్ ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయరాదని, ప్రతి వాహనదారుడు వాహన పత్రాలను, డ్రైవింగ్ లైసెన్స్ తమ వద్ద ఉంచుకోవాలని, ఇన్సూరెన్స్ విధిగా చేయించాలని, ఆటో లలో పరిమితికి మించి ప్రయాణీకులను ఎక్కించరాదని, మోటార్ వెహికల్ ఆక్ట్ రూల్స్ ప్రకారం నిబంధనలు సక్రమంగా పాటించాలని సూచించా

## మార్లవాయిలో అన్ని సౌకర్యాలు కల్పిస్తాం

### కలెక్టర్ వెంకటేష్ దోత్రే



**ప్రజాపక్షం/ జైనూర్ :** ప్రొఫెసర్ హైమన్ డార్ఫ్ బెట్టి ఎలిజిబెత్ 38వ వర్ధంతి సభ కరపత్రాలు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే, మాజీ ఎంఎల్ఏ ఆత్రం సక్కు, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు విశ్వప్రసాద్ రావు, మార్లవాయి మాజీ సర్పంచ్ కనక ప్రతిభ వెంకటేశ్వర్, రాయి సెంటర్ సార్ మేడి జుగ్నాక దేవ్ రావు లతో కలిసి విడుదల చేసారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ త్వరలో మార్లవాయి గ్రామాన్ని సందర్శించి డార్ఫ్ వర్ధంతి సభకు ప్రభుత్వ పరంగా అన్ని విధాలుగా సౌకర్యాలు, ఏర్పాట్లు కొరకు అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహిస్తామని తెలిపారు. అనంతరం మార్లవాయి మాజీ సర్పంచ్ కనక ప్రతిభ వెంకటేశ్వర్ మాట్లాడుతూ జిల్లా లోని జైనూర్ మండలంలో గల మార్లవాయి గ్రామంలో జనవరి 11 శనివారం నాడు ఈ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.

## రైతుల వరి ధాన్యం పక్కదారి..!?



**ప్రజాపక్షం/ దండేపల్లి :** దండేపల్లి మండలం కొత్త మామిడిపల్లి గ్రామంలో శుక్రవారం రైతుల వద్ద కొనుగోలు చేసిన వరి ధాన్యాన్ని ప్రభుత్వం రైతులకు ప్రకటించిన క్వింటాల్ 500 బోనస్ కొరకు పక్కదారిని పట్టించారు. ఎన్‌ఫోర్స్‌మెంటు డిటిలు అంజయ్య, లింగయ్య, స్రవంతిలు తెలిపిన ప్రకారం కొత్త మామిడిపల్లి గ్రామానికి చెందిన వెంబడి సురేందర్, దానిశెట్టి నరేష్ 295 ధాన్యం బస్తాలను కొనుగోలు చేసి జమ్మికుంట లోని ఓ ప్రైవేట్ మిల్లుకు తరలిస్తుండగా పక్కగా అందిన సమాచారం మేరకు మండలంలోని గూడెం వద్ద రెవెన్యూ ఇన్స్‌పెక్టర్ భూమన్న లారీని ఆపి తనిఖీ చేయగా ఫార్మ్ 10 ఫోర్జరీ సంతకం ఉండటంతో లారీని దండేపల్లి పోలీస్ స్టేషన్ కు తరలించారు. గ్రామంలోని రైతులను విచారించగా తమ అవసరాల నిమిత్తం అమ్ముకోవడం జరిగిందని పేర్కొన్నారు. కాగా ఐకెపి ద్వారా అందించే రూ. 500ల బోనస్ కోసం 570 ఖాళీ గన్ని సంచులను లారీలో తరలిస్తున్నారని వివరించారు. ఫోర్జరీ సంతకం చేసిన సురేందర్, బోనస్ నొక్కేందుకు ప్రయత్నించిన సురేందర్. నరేష్. గన్ని సంచులను అందించిన శ్రీలతలపై కేసు నమోదు చేసినట్లు వారు తెలిపారు.

## పకడ్బందీగా 'ఆపరేషన్ స్మైల్' కార్యక్రమం



**ప్రజాపక్షం/నిర్మల్ టౌన్ :** ఆపరేషన్ స్మైల్ కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహిస్తున్నట్లు ఆపరేషన్ స్మైల్ ఇంచార్జ్ సబ్ ఇన్స్ పెక్టర్ సాధిక్ హుస్సేన్ తెలిపారు.ఆపరేషన్ స్మైల () కార్యక్రమంలో భాగంగా శుక్రవారం కలెక్టరేట్ సమీపంలో గల ఐకె రెడ్డి చౌరస్తాలో మెకానిక్ దుకాణంలో సోదాలు నిర్వహించగా,ఇద్దరు మైనర్లు చట్ట విరుద్ధంగా పనిచేస్తున్నట్లు గుర్తించి వారికి కౌన్సిలింగ్ నిర్వహించి పాఠశాలల్లో చేర్పించడం జరిగిందని తెలిపారు.మైనర్లను పనిలో ఉంచుకున్న యజమాని అజీజ్ పై చట్ట ప్రకారం కేసు నమోదు చేయడం జరిగిందన్నారు.చట్ట విరుద్ధంగా మైనర్లు పనిలో ఉంచుకుంటే యజమానులపై కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో బాలల పరిరక్షణ అధికారులు ఎస్.నరేందర్,సగ్గం రాజు,హెడ్ కానిస్టేబుల్ అబ్దుల్ జమీర్,కానిస్టేబుల్ లు ముత్యం,నరేష్,వజ్రమ్మ,ఇతర అధికారులు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## 11న హైమన్ డార్ఫ్ దంపతుల వర్ధంతి

**ప్రజాపక్షం /ఆసిఫాబాద్:** జిల్లాలోని జైనూర్ మండలం మార్లవాయి గ్రామంలో ఈనెల 11వ తేదీన జరగనున్న ప్రొఫెసర్ హైమన్ డార్ఫ్ బెట్టి ఎలిజబెత్ దంపతుల 38వ వర్ధంతి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సముదాయంలో గల కలెక్టర్ ఛాంబర్ లో కమిటీ ప్రతినిధులతో కలిసి వర్ధంతి సంబంధిత ఆహ్వాన పత్రికలు, గోడ ప్రతులను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో జరగనున్న ప్రొఫెసర్ హైమన్ డార్ఫ్ బెట్టి ఎలిజబెత్ దంపతుల వర్ధంతి వేడుకలను అధికారులు, ఉత్సవ కమిటీ ప్రతినిధులు సమన్వయంతో పనిచేసి విజయవంతం చేయాలని తెలిపారు. అడవి బిడ్డల జీవనస్థితిగతులను అధ్యయనం చేయడానికి తమ జీవితాన్ని ధారపోసి ఆదివాసీల గుండెల్లో శాశ్వతంగా నిలిచిపోయిన మహనీయులు ప్రొఫెసర్ హైమన్ డార్ఫ్ బెట్టి ఎలిజబెత్ దంపతులు అని అన్నారు. ఆదివాసీల సమగ్ర అభివృద్ధి కోసం ఆదివాసీలతో మమేకమై జీవించి ఆదివాసీలకు ఆత్మబంధువులుగా మారిన ఆదర్శమూర్తులని అన్నారు. ఈనెల 11వ తేదీన జరగనున్న వర్ధంతి కార్యక్రమంలో అందరూ పాల్గొని విజయవంతం చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రతినిధి కె. విశ్వప్రసాద్ రావు, ఆసిఫాబాద్ మాజీ శాసనసభ్యులు ఆత్రం సక్కు, మాజీ ప్రజాప్రతినిధులు, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ ఫలితాల సాధన దిశగా కృషి

**ప్రజాపక్షం/ ఆసిఫాబాద్ :** వార్షిక పరీక్షలు సమీపిస్తున్నందున ఉత్తమ ఫలితాల సాధన దిశగా విద్యార్థులను సన్నద్ధం చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ దీపక్ తివారి అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో ఆకస్మికంగా సందర్శించి వంటశాల, గదులు, నిత్యవసరాల నాణ్యత, పరిసరాలతో పాటు రిజిస్టర్ లను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థులకు సకల సౌకర్యాలతో కూడిన నాణ్యమైన విద్యను అందించేందుకు ప్రభుత్వం అన్ని రకాల చర్యలు తీసుకుంటుందని తెలిపారు. తరగతి గదిలో విద్యార్థులను సబ్జెక్టులకు సంబంధించిన ప్రశ్నలు అడిగి వారి పఠన సామర్థ్యాలతో పాటు సమస్యలను పరిష్కరించే సామర్థ్యాన్ని పరిష్కారం పరీక్షించారు. వార్షిక పరీక్షలు సమీపిస్తున్నందున ప్రత్యేక కార్యచరణ రూపొందించి పకడ్బందీగా అమలు చేయాలని, వార్షిక పరీక్షలలో ఉత్తమ ఫలితాలు సాధించే దిశగా కృషి చేయాలని తెలిపారు. విద్యార్థులకు గడువులోగా సిలబస్ పూర్తి చేసి వార్షిక పరీక్షలకు సన్నద్ధం చేయాలని, తరగతిలో వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. విద్యార్థుల సంక్షేమంలో భాగంగా ప్రభుత్వం డైట్, కాస్మోటిక్ చార్జీలను పెంచిందని, నూతన మెనూ ప్రకారం విద్యార్థులకు సకాలంలో పౌష్టిక ఆహారం అందించాలని అధికారులను ఆదేశించారు. వంట సమయంలో తాజా కూరగాయలు, నాణ్యమైన నిత్యవసర సరుకులను వినియోగించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

